సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | బుధవారం 13 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 282 / పేజీలు : 8 / వెల : రూ.2/-




సీబీఎస్ఈ 10, 12 తరగతి

## పరీక్షల టైం టేబుల్... వచ్చేసింది..

**లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురు చూస్తోన్న సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షల డేట్ షీట్లు విడుదలయ్యాయి.**

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తోన్న సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షల టైం టేబుల్ వచ్చేసింది. పదో తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వరకుబీ 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగుతాయని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 10.30గంటలకు మొదలవుతాయని తెలిపింది. రెండు సబ్జెక్టుల మధ్య తగినంత గ్యాప్ ఇవ్వడంతో పాటు జేఈఈ మెయిన్ వంటి పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఈ డేట్ షీట్‌లను రూపొందించినట్లు పరీక్షల కంట్రోలర్ డా.సన్యం భరద్వాజ్ తెలిపారు.

ఫైబర్ నెట్ కేసు.. ఇరుపక్షాలూ సంయమనం...

# పాటించాలి

- ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను జనవరి 17వ తేదీకి వాయిదా
- కేసుకు సంబంధించిన విషయాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దు..
- జైలుకు పంపిన విషయాలపైనా ఆయన మాట్లాడుతున్నారు..
- ఈ కేసుపై చంద్రబాబు బహిరంగంగా మాట్లాడకుండా ఆంక్షలు విధించాలి
- చంద్రబాబు కోర్టు నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడలేదు...
- చంద్రబాబు ఎక్కడా ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు : సిద్ధార్థ లూథ్రా

**ఢిల్లీ:** ఫైబర్ నెట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన విషయాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబును ధర్మాసనం ఆదేశించింది. ఇరుపక్షాలూ సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. కేసు విషయాలపై చంద్రబాబు బహిరంగంగా మాట్లాడుతున్నారంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. జైలుకు పంపిన విషయాలపైనా ఆయన మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ కేసుపై చంద్రబాబు బహిరంగంగా మాట్లాడకుండా ఆంక్షలు విధించాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. అనంతరం చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. చంద్రబాబు కోర్టు నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడలేదని సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం తరఫునే ఢిల్లీ సహా పలు ప్రదేశాల్లో అదనపు ఏజీ, సీఐడీ డీజీ మీడియా సమావేశాలు నిర్వహించారన్నారు. వారు ప్రెస్‌మీట్ నిర్వహించడం పూర్తిగా తప్పు అని చెప్పారు. మీడియా సమావేశాల్లో నిరాధార ఆరోపణలు చేశారని.. వాటితో పోలిస్తే చంద్రబాబు ఎక్కడా ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు తెలిపారు.



ఫైబర్‌నెట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది.



15న మంత్రివర్గ

## సమావేశం

**అమరావతి :** ఈ నెల 15వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. తొలుత ఈ నెల 14న మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినా, 15వ తేదీకి మార్పు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి సోమవారం వెల్లడించారు. ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు/ముఖ్య కార్యదర్శులు మంత్రివర్గ సమావేశంలో ఉంచే ప్రతిపాదనలను 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటల్లోపు సమర్పించాలని సీఎస్ ఆదేశించారు.

## మధ్యప్రదేశ్‌కు ప్రధాని హామీ ఇదేనా?

నూతన సీఎంపై కాంగ్రెస్ ఆరోపణలు

**మధ్యప్రదేశ్‌కు నూతన ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్‌ను నియమించడంపై కాంగ్రెస్ మండిపడింది. ఈ నేపథ్యంలో భాజపాతో సహా యాదవ్‌పై విమర్శలు గుప్పించింది**



**భోపాల్:** మధ్యప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా భాజపా అధిష్ఠానం మోహన్ యాదవ్‌ను నియమించింది. ఈయన ఉజ్జయిని నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ భాజపాపై విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా, నూతన సీఎంపై తీవ్ర ఆరోపణలు చేసింది. మధ్యప్రదేశ్ సీఎంగా మోహన్ యాదవ్‌ను నియమించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఉజ్జయిని మాస్టర్ ప్లాన్‌లో జరిగిన అవకతవకలను ఎత్తి చూపారు. మోహన్‌కు ఉజ్జయినిలో భూ ఆక్రమణలతో సంబంధముందని ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆరోపించారు. "భాజపా అధిష్ఠానం మధ్యప్రదేశ్ నూతన సీఎంగా నియమించిన మోహన్ యాదవ్‌పై ఉజ్జయిని మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు సహా గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. సింహస్థ

..2వ పేజీలో

## పాక్ సైన్యం లక్ష్యంగా ఆత్మాహుతి దాడి..

# 23 మంది మృతి

- ఈ ఘటనపై పాక్ సైన్యం ఇప్పటి వరకు ప్రకటన చేయలేదు
- తెల్లవారుజామున పేలుడు పదార్థాలు నింపిన కారుతో ఉగ్రవాదులు పాఠశాల భవనాన్ని ఢీకొట్టారు
- ఈ దాడిలో భవనంలోని మూడు గదులు కూలిపోయాయి..
- దాడి జరిగిన సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నారు..
- శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసేందుకు ప్రయత్నిస్తున్నాయి
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది...
- ఈ ఏడాది ఉగ్రదాడులు 80 శాతం పెరిగాయి...: పాకిస్థాన్ భద్రతా విభాగం



**పెషావర్:** పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 23 మంది మరణించగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. 'పాకిస్థాన్ తాలిబన్' సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న 'తెహ్రీక్-ఈ-జిహాద్-పాకిస్థాన్' అనే ఉగ్రవాద సంస్థ దాడికి బాధ్యత వహిస్తూ ప్రకటన చేసింది. ఈ ఘటనపై పాక్ సైన్యం ఇప్పటి వరకు ప్రకటన చేయలేదు. పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ సరిహద్దులోని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లో ఉన్న 'డేరా ఇస్మాయిల్ ఖాన్' జిల్లాలోని ఓ పాఠశాల భవనాన్ని పాక్ సైన్యం తాత్కాలిక సైనిక స్థావరంగా ఏర్పాటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున పేలుడు పదార్థాలు నింపిన కారుతో ఉగ్రవాదులు పాఠశాల భవనాన్ని ఢీకొట్టారు. ఈ దాడిలో భవనంలోని మూడు గదులు కూలిపోయాయి. దాడి జరిగిన సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నారని, మరణించిన వారిలో ఎక్కువ మంది సాధారణ దుస్తుల్లో ఉండటంతో వారిని గుర్తించడం క్లిష్టంగా మారిందని స్థానిక ప్రభుత్వాధికారి తెలిపారు. ఉగ్రదాడి గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని.. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది ఉగ్రదాడులు 80 శాతం పెరిగాయని పాకిస్థాన్ భద్రతా విభాగం తెలిపింది.

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడి చేశారు. ఈ దాడిలో 23 మంది చనిపోయారు.

మద్యం, ఇసుకలోనే కాదు.. విద్యాశాఖలోనూ...

# భారీ అవినీతి

మద్యం, ఇసుకలో మాత్రమే అవినీతి జరిగిందని అనుకున్న రాష్ట్ర ప్రజలు

- కానీ, పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసింది
- ప్రపంచ బ్యాంకు, కేంద్రం నుంచి విద్యాభివృద్ధికి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసింది
- జగన్న విద్యా కిట్లలో రూ.120 కోట్ల అవినీతి జరిగింది.."అమ్మ ఒడిలో కూడా మోసం జరిగింది
- స్కూల్ మెయింటెనెన్స్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు
- ఆ నిధులు రూ.180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించలేదు
- సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు రూ.700 కోట్ల ఎయిడ్ ఇచ్చింది
- కేంద్రం, ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి రూ.6వేల కోట్లు వచ్చాయి...
- 27 నెలలు పూర్తయినా కార్యక్రమంలో పురోగతి లేదు...
- నాడు-నేడు రెండో విడతలో 13,860 అదనపు పాఠశాల గదులు నిర్మిస్తాం
- పాఠశాలల్లో 6,001 ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలిచారు..
- విద్యాశాఖలో కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేదు
- స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం కింద కేంద్రం నిధులు ఇచ్చింది
- పాఠశాలల్లో 49,293 మరుగుదొడ్లు పూర్తి చేసినట్టు నివేదిక ఇచ్చారు
- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు.**



**మంగళగిరి:** మద్యం, ఇసుకలో మాత్రమే అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలు అనుకున్నారు. కానీ, పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని

..2వ పేజీలో

# మద్యం, ఇసుకలోనే కాదు.. విద్యాశాఖలోనూ భారీ అవినీతి: నాదెండ్ల

**(మొదటిపేజి తరువాయి)** పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు, కేంద్రం నుంచి విద్యాభివృద్ధికి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని వివరించారు. జగన్న విద్యా కిట్లలో రూ.120 కోట్ల అవినీతి జరిగిందని, ఆ నిధులను ఉత్తరాంధ్ర, తాడేపల్లి, రాయలసీమ ప్రాంతానికి తరలించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్ధారించిందని తెలిపారు. "అమ్మ ఒడిలో కూడా మోసం జరిగింది. స్కూల్ మెయింటెనెన్స్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు. ఆ నిధులు రూ.180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించలేదు. సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు రూ.700 కోట్ల ఎయిడ్ ఇచ్చింది. కేంద్రం, ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి రూ.6వేల కోట్లు వచ్చాయి. ఏడాదిలోనే కార్యక్రమాలు పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. 27 నెలలు పూర్తయినా



కార్యక్రమంలో పురోగతి లేదు. నాడు-నేడు రెండో విడతలో 13,860 అదనపు పాఠశాల గదులు నిర్మిస్తామన్నారు. కానీ, ఇప్పటి వరకు 612 అదనపు పాఠశాల గదులు మాత్రమే పూర్తయ్యాయి. పాఠశాలల్లో 6,001 ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఇప్పటి వరకు 600 ప్రహరీలు మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్రంలో 23,221 పాఠశాలలకు గాను.. 1,174 స్కూళ్లలోనే సౌకర్యాలు కల్పించారు. విద్యాశాఖలో కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేదు. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం కింద కేంద్రం నిధులు ఇచ్చింది. పాఠశాలల్లో 49,293 మరుగుదొడ్లు పూర్తి చేసినట్టు నివేదిక ఇచ్చారు. కేంద్రం, ఇతర సంస్థల నుంచి వచ్చిన రూ.6వేల కోట్లలో రూ.3,747 కోట్లు ఖర్చు పెట్టారు. ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలు చేసి తప్పించుకునే సీఎం జగన్.. ఈ అంశాలపై స్పందించాలి. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## మధ్యప్రదేశ్‌కు ప్రధాని హామీ ఇదేనా?

**(మొదటిపేజి తరువాయి)** మేళ కోసం రిజర్వు చేసిన వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్‌గా మార్చారు. దీనిలో కొంతభాగం ఆయన కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ అయింది. ఈ వ్యవహారంపై మోహన్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలోనూ ఉన్నాయి. ఆయన అభ్యంతరకరంగా మాట్లాడిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఇలాంటి వ్యక్తిని సీఎంగా ఎంపిక చేశారు. మధ్యప్రదేశ్ ప్రజలకు ప్రధాని మోదీ చేసిన హామీ ఇదేనా?" అంటూ ప్రశ్నించారు. యాదవ్‌కు ప్రయోజనం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జయిని మాస్టర్ ప్లాన్‌లో భూ వినియోగ విధానాన్ని మార్చిందని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా.. పదేళ్ల క్రితం రాజకీయాల్లో అడుగుపెట్టిన మోహన్ యాదవ్ 2013లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో జరిగిన ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. 2020లో అప్పటి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రివర్గంలో ఆయన ఉన్నత విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసి మూడోసారి విజయం సాధించారు.

## నన్ను చూసేందుకు రావొద్దు..

**పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి**



**హైదరాబాద్:** తనను పరామర్శించేందుకు ఎవరూ యశోద ఆసుపత్రికి రావొద్దని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం వీడియో సందేశం విడుదల చేశారు. "10 రోజుల వరకు నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దు. ఆసుపత్రిలో వందలాది మంది రోగులకు ఇబ్బంది కలగకూడదు. ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున ఎవరూ రావొద్దని వైద్యులు చెప్పారు. నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాను. త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ మధ్యకు వస్తా. కోలుకున్న తర్వాత తప్పకుండా ప్రతి ఒక్కరినీ కలుస్తా. నా పట్ల అభిమానం చూపుతున్న కోట్లాది ప్రజలకు కృతజ్ఞతలు. దయచేసి సహకరించండి" అని పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం..

**జగనన్నకు ఆర్టీసీ ఉద్యోగుల థ్యాంక్స్**

**గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న




సంగతి తెలిసిందే. వచ్చే నెల నుంచి జీతాలతో పాటు అలవెన్స్‌ల చెల్లింపు జరపనుంది ప్రభుత్వం. ఈ మేరకు అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు సైతం జారీ చేశారు. ఈ నిర్ణయం పట్ల ఆర్టీసీ ఉద్యోగులు అంతటా హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు చెబుతున్నారు.

## నెహ్రూపై అమిత్ షా వ్యాఖ్యలు..

**రాహుల్ గాంధీ కౌంటర్**

**ఢిల్లీ:** రాజ్యసభలో సోమవారం జమ్మకశ్మీర్‌కు సంబంధించి రెండు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. అయితే ఆ టైంలో చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ తొలి



ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూపై, గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై నెహ్రూ మనవడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. "పండిట్ నెహ్రూ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితమిచ్చారు. దేశ ప్రజల కోసం ఏళ్ల తరబడి జైల్లో ఉన్నారు. అమిత్‌షాకు చరిత్ర తెలియదు. తెలుసుకుంటారని కూడా నేను అనుకోను. అందుకే పదే పదే దాన్ని తిరగరాస్తూనే ఉన్నారు" అని రాహుల్ కౌంటర్ ఇచ్చారు. దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే భాజపా ఇలాంటి ఆరోపణలు చేస్తోందని రాహుల్ అన్నారు. "కుల గణన, నిరుద్యోగం, దేశంలోని ధనమంతా ఎవరి చేతుల్లో ఉంది.. ఇవన్నీ ప్రధాన అంశాలు. వీటిపై చర్చించేందుకు బీజేపీ భయపడుతోంది. అందుకే వీటి నుంచి పారిపోతోంది" అని రాహుల్ ఎద్దేవా చేశారు. రాజ్యసభలో జమ్ము కశ్మీర్ బిల్లులపై చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "కేవలం ఒకేవ్యక్తి పొరపాటు వల్ల భారత్‌లో జమ్ముకశ్మీర్ భాగం కావడం ఆలస్యమైంది" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సైతం భగ్గుమంది. ఇదిలా ఉంటే.. జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ), జమ్ముకశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లులకు కేంద్రం రూపం తెచ్చింది. కశ్మీరీ శరణార్థుల నుంచి ఇద్దరిని, పాక్ ఆక్రమిత కశ్మీర్ నిర్వాసితుల నుంచి ఒకరిని శాసనసభకు నామినేట్ చేసేందుకు, కొన్ని వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు ఈ బిల్లులు వీలు కల్పిస్తాయి. లోక్‌సభ కిందటి వారమే ఈ బిల్లుల్ని ఆమోదించగా.. రాజ్యసభలో సోమవారం దాదాపు నాలుగు గంటల చర్చ తర్వాత ఆమోదం లభించింది. తర్వాతి దశలో రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లులు చట్టంగా మారనున్నాయి.

## తెలంగాణలో రాగల రెండ్రోజులు చలితీవ్రత అధికం: వాతావరణశాఖ

**హైదరాబాద్:** తెలంగాణపై చలిపులి పంజా విసురుతోంది. పగటిపూట ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల రెండు, మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. ఆ తరువాత సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారిణి శ్రావణి తెలిపారు. డిసెంబరు ఆఖరి వారం నుంచి చలి



తీవ్రత పెరగడంతో పాటు శీతల గాలులు వీస్తాయన్నారు. "రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ తక్కువగా నమోదవుతోంది. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో 12 నుంచి 13 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో అత్యల్పంగా మెదక్ జిల్లాలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రత, అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 18 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పగటి పూట ఉష్ణోగ్రతలు సగటున 28 నుంచి 31 డిగ్రీల మధ్య ఉంటున్నాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 31 డిగ్రీలు, అత్యల్పంగా 28 నుంచి 29 డిగ్రీల మధ్య హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండ్రోజులుగా కిందిస్థాయి నుంచి తూర్పుదిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. మరో రెండ్రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముంది" అని వాతావరణశాఖ అధికారిణి శ్రావణి తెలిపారు.

# రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ.. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేకు పగ్గాలు

**రాజస్థాన్ ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ఎంపికయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని సీఎం పదవి అప్పగిస్తూ భాజపా అనూహ్య నిర్ణయం తీసుకుంది.**

**జైపూర్:** ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రుల ఎంపికలో కొత్త ముఖాలకు అవకాశమిచ్చిన భాజపా అధిష్ఠానం.. రాజస్థాన్‌లోనూ అదే సంప్రదాయాన్ని పాటించింది. అయితే, ఈసారి అనూహ్యంగా తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తికి సీఎం పగ్గాలు అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యే భజన్‌లాల్ శర్మను ఎంపిక చేసింది. ఈ మేరకు మంగళవారం జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో ఆయనను శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధిష్ఠాన పరిశీలకులుగా వచ్చిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, వినోద్ తావ్డే, సరోజ్ పాండే సమక్షంలో 115 మంది కొత్త ఎమ్మెల్యేలు మంగళవారం జైపూర్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో భజన్‌లాల్ శర్మను పార్టీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇద్దరు ఉపముఖ్యమంత్రులను కూడా



ప్రకటించారు. దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా డిప్యూటీ సీఎంలుగా బాధ్యతలు చేపట్టనున్నారు. బ్రాహ్మణ వర్గానికి చెందిన భజన్‌లాల్ శర్మ ప్రస్తుతం భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. నాలుగు సార్లు ఆయన ఈ పదవి చేపట్టారు. ఇప్పటివరకు పార్టీలో సంస్థాగతంగా కీలక వ్యవహరించిన భజన్‌లాల్.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. సంగనేర్ నుంచి పోటీ చేసిన ఆయన.. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 48వేల ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. ఆయన అసెంబ్లీకి ఎన్నికవ్వడం ఇదే తొలిసారి. భజన్‌లాల్‌కు ఆర్ఎస్ఎస్ మంచి అనుబంధం ఉంది. గతంలో ఏబీవీపీ నేతగా వ్యవహరించారు. 56ఏళ్ల భజన్‌లాల్ పీజీ పూర్తి చేశారు. ఆయనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవు.

## మూడోసారి మోదీ ప్రభుత్వమే..

**ఫిచ్ అంచనా**

**ఢిల్లీ:** భారత్‌లో 2024 ఏప్రిల్- మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరు అధికారంలోకి రానున్నారనే అంశంపై వివిధ రకాల ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ తరుణంలో ప్రముఖ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ కీలక వ్యాఖ్యలు చేసింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాజపా స్పష్టమైన మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని




అంచనా వేసింది. తద్వారా వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో విధానపరమైన సంస్కరణల పరంపర కొనసాగుతుందని పేర్కొంది. అయితే, భారత్‌లో సార్వత్రిక ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకునే పార్టీకి వచ్చే మెజారిటీ.. సంస్కరణల ఎజెండాను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఫిచ్ అంచనా వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా 2014లో స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. 2019లోనూ గెలుపొంది అధికారం నిలబెట్టుకుంది. 2024 ఏప్రిల్-మేలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈసారి కూడా మోదీ ప్రభుత్వమే మళ్లీ ప్రభుత్వ పగ్గాలు చేపడుతుందనేది ఫిచ్ తాజా అంచనా. మరోవైపు జనవరిలో ఎన్నికలు జరగనున్న బంగ్లాదేశ్‌లోనూ ప్రస్తుత ప్రభుత్వమే అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ఫిచ్ అంచనా వేసింది.

## ఒక్క నిర్ణయం.. ఈవీ ఛార్జింగ్ సమస్యలకు చెక్!

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది, పెరుగుతున్న వాహనాలకు కావలసినన్ని 'ఛార్జింగ్ స్టేషన్స్' మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని టాటా పవర్ ఈవీ చార్జింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్.. ఇండియన్




ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. టాటా పవర్ అనుబంధ సంస్థ TPEVCSL దేశంలో ఛార్జింగ్ స్టేషన్స్ సంఖ్యను పెంచడానికి IOCLతో చేతులు కలిపింది. ఈ ఒప్పందం ప్రకారం ఈ రెండూ కలిసి దేశవ్యాప్తంగా సుమారు 500 కంటే ఎక్కువ హైస్పీడ్?, అల్ట్రా-ఫాస్ట్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) చార్జింగ్ పాయింట్‌లను ఇన్‌స్టాల్ చేయనున్నాయి. త్వరలో ఇన్‌స్టాల్ చేయనున్న ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్ ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, అహ్మదాబాద్, పూణే, కొచ్చి వంటి ప్రధాన నగరాల్లో మాత్రమే కాకుండా.. ముంబై-పూణె ఎక్స్‌ప్రెస్‌వే, సేలం-కొచ్చి హైవే, గుంటూరు-చెన్నై హైవే వంటి ప్రధాన రహదారులపై ఉన్న 'ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్' అవుట్‌లెట్‌లలో ప్రారంభించనున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల్లో లాంగ్ జర్నీ చేయాలనుకునే వారికి ఈ కొత్త ఛార్జింగ్ స్టేషన్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, 'టాటా పవర్ ఈజెడ్ ఛార్జ్' యాప్ ద్వారా లేదా 'ఇండియన్ ఆయిల్ ఈ-ఛార్జ్' మొబైల్ యాప్ ద్వారా ఛార్జింగ్ స్టేషన్స్ గురించి సమాచారం తెలుసుకోవచ్చని టాటా పవర్ బిజినెస్ డెవలప్‌మెంట్-ఈవీ చార్జింగ్ హెడ్ వీరేంద్ర గోయల్ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి పెరుగుతున్న సమయంలో ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య కూడా పెరగాల్సి ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 6000 కంటే ఎక్కువ ఛార్జింగ్ స్టేషన్స్ ఉన్నట్లు, వీటి సంఖ్యను 2024 నాటికి 10000 చేర్చడానికి కంపెనీ కృషి చేస్తున్నట్లు సమాచారం. అనుకున్నవన్నీ సక్రమంగా జరిగితే రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ సమస్యలు దాదాపు తొలగిపోతాయని స్పష్టంగా తెలుస్తోంది.

## 'మీలో స్కిల్స్ ఉన్నాయా'..

**కొత్త ఏడాది దిగ్గజ సంస్థల్లో నియామకాల జోరు!**

చదువు పూర్తి చేసుకుని కొత్తగా ఉద్యోగంలో చేరాలనుకుంటున్నారా? లేదంటే ఇప్పటికే ఉద్యోగం చేస్తూ మరో సంస్థలో జాబ్ కోసం ప్రయత్నిస్తున్నారా? అయితే, మీకో శుభవార్త!. మార్కెట్‌లో పెరిగిపోతున్న డిమాండ్‌కు అనుగుణంగా భారత్‌కు చెందిన టెక్నాలజీ,మార్కెటింగ్‌తో పాటు ఇతర విభాగాలకు చెందిన కంపెనీలు ఉద్యోగుల్ని భారీ ఎత్తున నియమించుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల,



రిక్రూట్‌మెంట్ కంపెనీ 'మ్యాన్‌పవర్ గ్రూప్' ఎంప్లాయిమెంట్ అవుట్ లుక్ సర్వేని విడుదల చేసింది. ఆ సర్వేలో సుమారు 3,100కి పైగా రకరకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**37శాతం నియామకాలు..** జనవరి - మార్చి 2024 సమయానికి ఆయా కంపెనీలు ఎంత మంది ఉద్యోగుల్ని తొలగించనున్నాయి. ఎంతమందిని నియమించుకోనున్నాయనే విషయంపై ఆరా తీసింది. ఈ సర్వేలో 37 శాతం మేర కంపెనీలో ఉద్యోగుల్ని హైయర్ చేసుకోనున్నాయి. గత ఏడాది పోలిస్తే నియమాకం 5 శాతం ఎక్కువగా ఉంది. సర్వే ప్రకారం... 37 శాతంతో భారత్, నెదర్లాండ్‌లు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించే దేశాల జాబితాలో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆ తర్వాతి స్థానాల్లో 35 శాతంతో కోస్టారికా-అమెరికా, 34 శాతంతో మెక్సికో 3వ స్థానంలో నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా సగటున 26 శాతం మంది మాత్రమే ఉపాధి పొందనున్నారు.

**ఈ రంగాల్లో నియామకాల జోరు..** ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో నియామకాల జోరు కొనసాగుతుంది. ఆ తర్వాతి స్థానాల్లో టెక్నాలజీ, కన్స్యూమర్ గూడ్స్ అండ్ సర్వీస్ విభాగాలున్నాయి. ఐటీ కంపెనీలు 44 శాతం, ఫైనాన్షియల్ అండ్ రియల్ ఎస్టేట్ రంగాల్లో 45 శాతం హైయర్ చేసుకోనుండగా కన్స్యూమర్ గూడ్స్ అండ్ సర్వీస్ రంగంలో 42 శాతం, ఎనర్జీ, యుటిలిటీస్‌లో 28 శాతం జరగనున్నట్లు సర్వే తేల్చి చెప్పింది.

**టాలెంట్ గుర్తించ లేక..** జపాన్‌లో 85 శాతం కంపెనీలు ఆయా విభాగాల్లో పనిచేసేందుకు అవసరమయ్యే నిపుణుల్ని గుర్తించడంలో విఫలమైనట్లు మ్యాన్‌పవర్ గ్రూప్ సర్వే హైలెట్ చేసింది. ఆ తర్వాత జర్మనీ, గ్రీస్, ఇజ్రాయెల్ 82 శాతం, భారత్ 81 శాతంతో కొనసాగుతున్నాయి.

**ఈ రంగాల్లోని ఉద్యోగాలకు భారీ డిమాండ్...** ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్, ఆటోమొటీవ్ విభాగాలు ఉండగా.. వాటి తర్వాతి స్థానంలో ఐటీ విభాగం ఉంది. సంస్థలకు కావాల్సిన నైపుణ్యాలు ఉన్న అభ్యర్థుల్ని గుర్తించి వారిని ఆకట్టుకునేలా జీతాలు పెంచుతూ వారితో పనిచేయించుకుంటున్నట్లు నివేదిక పేర్కొంది. ఐటి అండ్ డేటా, సేల్స్ అండ్ మార్కెటింగ్, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ అండ్ లాజిస్టిక్స్,హెచ్‌ఆర్‌లలో ఉద్యోగులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఆ రంగాల్లో స్కిల్ ఉంటే జాబ్ త్వరగా సంపాదించవచ్చని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సంత మార్కెట్ శ్రీ చౌడేశ్వరి దేవి

# నవజ్యోతుల మహోత్సవం

**యాడికి డిసెంబర్ 12 సీమకిరణం:** మండల కేంద్రంలోని సంత మార్కెట్లో కొలువుతీరిన శ్రీ చౌడేశ్వరి దేవి నవజ్యోతుల ఉత్సవం అంగరంగ వైభవంగా జరగబోతుంది. నూతనంగా నిర్మిస్తున్న ఆలయం ప్రస్తుత దేవాలయం జ్యోతులు ఆడే ప్రాంగణాలు అన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. చౌడేశ్వరి దేవి ఆలయం విద్యుత్ కాంతులతో అందరికి కనువిందు చేసింది. చాగంటి అమ్మవారి ని ఊరి వీధుల యందు భక్తులు పల్లకి మోస్తు తిరగడం జరిగింది. బుధవారం తెల్లవారుజామున స్థానిక కుల బాంధవులు తొగటవీర క్షత్రియులు అందరూ అమ్మవారి దేవర ఇంటి వద్దనుండి అమ్మవారి పాట పద్యములతో, వేద వాయిద్యాలతో ఆనందముగా జ్యోతులు ఆడుతూ బయలుదేరి సంత మార్కెట్ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద చేరుకుంటారు. ఈ కార్యక్రమం ఆద్యంతం తొగటవీర క్షత్రియులు మరియు భక్తులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి.



# లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం


**యాడికి డిసెంబర్ 12 సీమకిరణం:** మండలంలోని రాయల చెరువు గ్రామానికి చెందిన ముప్పవరపు నాగలక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు ఎం మురళీకృష్ణ రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భోజనం అనంతరం వృద్ధులు ముప్పవరపు నాగలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకున్నారు. మా అమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడం మాకెంతో సంతోషంగా ఉందని మురళీకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఆంజనేయులు మురళీకృష్ణ కుటుంబ సభ్యులు లీలావతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి పాల్గొన్నారు.



## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా

# నాగా సీతారాములు

**భద్రాద్రికొత్తగూడెం డిసెంబర్ 12 సీమకిరణం :** భద్రాద్రి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మాజీ క్రీడాకారుడు నాగా సీతారాములు ఎన్నికయ్యారు. కొత్తగూడెంలోని క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్



అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి .కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కమిటీ సమావేశంలో సభ్యులంతా మాజీ క్రీడాకారుడైన నాగా సీతారాములును గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఈ పదవిలో 2 సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన నాగా సీతారాములు మాట్లాడుతూ జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాలు అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాగా సీతారాములు గౌరవ అధ్యక్షులు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .కాశీ హుస్సేన్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కె. కృష్ణారావు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు బోయ**

**పత్తికొండ డిసెంబర్12సీమకిరణం :** పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లోకి రావాలి అంటే ఇచ్చిన కాంగ్రెస్ ఏ అవసరం అని గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని అక్కడ గెలిపించారు, ఈరోజు ఇక్కడ ఆంధ్రప్ర దేశ్ లో ఎక్కడ చూసినా అవినీతి తప్ప మరొక్కటి కనపడటం లేదు, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలి అని ఎంతో మంది ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రత్యేక హెూదా మిగితా అంశాలు ఏది సాధించాలి అన్నా అది కాంగ్రెస్ తోనే సాధ్యం. 30 ఏళ్లుగా ఇక్కడ టీడీపీ, వైఎస్సార్సీపీ ఉన్నా చేసింది ఏమీ లేదు వాళ్ళు వీళ ్ళ అధికారం కోసం ప్రయత్నం తప్ప మనకు ఏమీ చేయలేదు, మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఎన్నో విధాలుగా పోరాటాలు చేసి ఎన్నో సాధించాం, ఈరోజు టమోటా అమ్మకాలు మార్కెట్ లో జరుగుతున్నాయి అన్నా, పాలిటెక్నిక్ కాలేజీ ఇలా ఏవి రావడానికి అయినా కారణం మన కృషే, హంద్రీ నుండి పిల్ల కాలువలు ద్వారా చెరువులు నింపే కార్యక్రమం, వైద్య సదుపాయాలు, ఉద్యోగ, విద్య అవకాశాలు, ఇంకా ఎన్నో విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అని ప్రయత్నం చేస్తున్నాం అందులో బాగంగా ప్రతి చేతికి కాంగ్రెస్ అంటూ ఇందిరా క్రాంతి యాత్ర లో బాగంగా పల్లే యాత్ర పల్లే నిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది, మొదటి రోజు మద్దికేర మండలం పెరవలి గ్రామంలో బస ఉంటుంది మరుసటి రోజు తుగ్గలి మండలం చెన్నంపల్లి లో ఇలా యాత్ర సాగుతుంది. ప్రజలకు మరింత చేరువై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎక్జిక్యూటివ్ మెంబర్ సోమ శేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి సలీం తదితరులు పాల్గొన్నారు.




## ముక్కోటి వైకుంఠ ఏకాదశి సమీక్ష సమావేశానికి హాజరైన

# జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు

**భద్రాచలం డిసెంబర్ 12సీమకిరణం** ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహెూత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహెూత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఐలాండ్లో బాణాసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధి కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆరహార తనిఖీ అధికారులను




ఆదేశించారు. తెప్పలోనికి. అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపివోకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. లాంచ్ యొక్క పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదుపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాదికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో. మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హెూటల్స్ లో తిను బండారాలను తనకి చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని...

# విజయవంతంగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**

**కర్నూలు డిసెంబర్ 12సీమకిరణం :** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవో లను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసైన్మెంట్ భూములు, ఎన్నికలు, హౌసింగ్, ఆడుదాం ఆంధ్ర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు , తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటలు ఖచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు... ఈ క్రీడలకు సంబంధించిన ప్లేయర్స్ రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. నియోజవర్గానికి, మండలానికి, సచివాలయానికి మెటీరియల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, కిట్లు అందినట్లుగా అక్నాలెడ్జ్మెంట్ లను ఆన్లైన్లో వెంటనే అప్లోడ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓ ని కలెక్టర్ ఆదేశించారు... నందవరం, చిప్పగిరి, దేవనకొండ, మంత్రాలయం, కౌతాళం ,కల్లూరు, సి.బెలగల్, హాలహర్వీ, ఆదోని రూరల్, గొనెగండ్ల, వెల్దుర్తి, కృష్ణగిరి, కోడుమూరు, ఆస్పరి, హెూలగుంద, పెద్దకడుబూరు, కోసిగి, గూడూరు, ఎమ్మిగనూరు, ఆదోని అర్బన్, మద్దికేర, ఓర్వకల్లు, ఆలూరు, తుగ్గలి మండలాలు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ లో వెనుకబడి ఉన్నారని, పేర్లు నమోదు చేయించాలని తెలిపారు. గ్రౌండ్ మ్యాపింగ్ కి సంబంధించి ఇంకా చేయని సచివాలయాలు ప్రైవేట్ లేదా ప్రభుత్వ గ్రౌండ్ లను గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అసైన్మెంట్ భూములకి సంబంధించి చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి ఎలాంటి తప్పిదాలు లేకుండా వచ్చే సోమవారం నాటికి జాయింట్ కలెక్టర్ లాగిన్ కి ధృవీకరించి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి స్వయం సహాయక సంఘాల రుణాలకు సంబంధించిన వడ్డీ సబ్సిడీకి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 25 శాతమే అప్డేట్ చేశారని, ఈరోజు సాయంత్రం 5 గంటల లోపు అప్డేషన్ లో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గళ్ళ పంట పొలాలను పరిశీలించిన...

# టిడిపి ఎక్స్ ఎక్సైజ్ మినిస్టర్ కే యస్ జవహర్

**రైతులను ఆదుకోలేని బాధ్యతారాహిత్య ప్రభుత్వం..అంటున్న బొడ్డు**

**తూర్పుగోదావరి/సీతానగరం డిసెంబర్ 12 సీమకిరణం :** సీతానగరం, కోరుకొండ మండలాలలో పరిశీలిస్తూ నీట మునిగిన ముగ్గళ్ళ పంట పొలాలను పరిశీలిస్తున్నామని ఈ ప్రాంత రైతుల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదే శం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదే శాల మేరకు ఈ పర్యటన కొనసాగుతాయన్నారు. మాజీ మంత్రి జవహర్ ఆధ్వర్యంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి నష్టపో యిన రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలో రైతు కమిటీ నాయకులు తో కోరుకొండ , సీతానగరం గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో, పార్లమెంట్ పరిధిలో నియోజవర్గాల కమిటీ వేశారని దెబ్బతిన్న పంట నష్టాలను పరిశీలించిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు మోకా ఆనంద్ సాగర్, రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, అల్లం గోవింద్, బాబి లతో కలిసి రాష్ట్ర టిడిపి నియోజవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పర్యటిం చారు. ఈసందర్భంగా టీడీపీ నిజ నిర్ధారణ కమిటీ వారు తుఫాను వల్ల 4000 ఎకరాలు పైనే పంట నష్టం జరిగిందని అలాగే ఐటీసీ వారు సర్వే చేయగా 2600 ఎకరాల పొగాకు మునిగి ం దని అన్నారు. దెబ్బతిన్న రైతులు వద్దకు వెళ్లి వారియొక్క కష్టాలను అడిగి తెలుసుకుని, తడిచిన ధాన్యంతో వారు పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూసి రిపోర్ట్ తయారుచేసి పార్టీ దృష్టికి తీసుకువెళ్తామని నిద్ర నటిస్తున్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని రైతులను ఓదార్చడం జరిగింది. మంత్రి జవహర్ అన్నారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి పంట నష్ట జాభితాలను మీడియాకు విడుదల చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు వలవల రాజా, మాత ప్రభు,టిడిపి సీనియర్ నాయకులు తన కాల నాగేశ్వరరావు, తెలగంశెట్టి శ్రీనివాస్, అడపా వీరబాబు, మారిసెట్టి రమణ, కంటే గణపతి, గండి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# 11 నియోజకవర్గాల్లో వైసీపీ కొత్త ఇన్ఛార్జ్ల నియామకం

**ఇంచార్జిల మార్పుతో వైసీపీ లో మంటలు.. వైసీపీ ఇంచార్జు నియామకం-మార్పుల వెనుక డబ్బు-లాబీయింగ్ గట్టిగా పని చేసిందని ప్రచారం**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 12 సీమకిరణం:** ఎన్నికల సమీపిస్తున్న వేళ వైసీపీ అధిష్ఠానం నియోజకవర్గ ఇంఛార్జులను మార్చడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న విడుదల రజనీ, మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్కు మళ్లీ విజయావకాశాలు లేవని ఐ-ప్యాక్ సర్వేల్లో తేలడంతో వారి స్థానాల్లో కొత్త ఇంఛార్జులను నియమించారు. పార్టీ నియమించిన ఇంఛార్జుల్లో కొత్త వారికి నలుగురికే చోటు కల్పించడంతో కచ్చితంగా తమకే సీటు అని భావించిన కొంతమందికి షాక్ ఇచ్చినట్లయింది. 11 మార్పుల్లో కేవలం ఉమ్మడి గుంటూరు నుంచే 8 ఉండటంతో జిల్లా రాజకీయం మరింత వేడెక్కింది. దీంతో ఇంఛార్జుల మార్పు పట్ల అసంతృప్తి సెగలు భగ్గుమంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల ముంగిట వైసీపీ అధిష్ఠానం ఇంఛార్జులను మార్పు చేయడం పార్టీలో తీవ్ర అలజడి రేపింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే ఇద్దరు మంత్రులతో సహా ఎనిమిది మందిని మార్చారు. చిలకలూరిపేట, వేమూరు నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల రజని, మేరుగ నాగార్జునను తప్పించి వారి స్థానంలో కొత్తవారని తీసుకురావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 11 నియోజకవర్గాల సమన్వయకర్తల మార్పుతో ఆ పార్టీ అసంతృప్తి భగ్గుమంది. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవితోపాటు పార్టీకీ రాజీనామా చేశారు. గాజువాక టికెట్ ఆశించి పనిచేసుకుంటున్న సిటింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు దేవన్రెడ్డి కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే అయితే ఫోన్ స్విచాఫ్ చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్బాబు అసహనానికి లోనై తీవ్రమైన చర్యకు పాల్పడేందుకు సిద్ధమయ్యారు. ఈ 11




సీట్లలో సమన్వయకర్తల మార్పు వెనుక డబ్బు, లాబీయింగ్ గట్టిగా పనిచేసిందని ప్రచారం సాగుతోంది. ఒక కాంట్రాక్టరు 50 కోట్ల వరకు ఖర్చు పెట్టుకుంటాననంటే ఆయనకో నియోజకవర్గాన్ని అప్పగించారని ఇద్దరు మాజీ మంత్రులకు సొమ్ము ముట్టజెప్పిన ఒకరికి మరో నియోజకవర్గం అప్పగించారన్న ప్రచారం జరుగుతోంది. ఒక మంత్రి లాబీయింగ్తో మరో నాయకుడికి అవకాశం దక్కినట్లు తెలుస్తోంది.

**తెలంగాణ ఎన్నికలతో అప్రమత్తమైనా జగన్ :-** మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చినప్పటి నుంచి ఉమ్మడి గుంటూరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఆ ప్రభావం ఎన్నికల్లో ఉంటుందన్న భావన ఆ పార్టీ నేతలని వెంటాడుతోంది. ఈ పరిస్థితుల్లో పొరుగు జిల్లాలకు చెందిన నేతలను తీసుకొచ్చి ఇంఛార్జులుగా నియమించారు. సిట్టింగులపై వ్యతిరేకతే తెలంగాణలో భారాసను అధికారం నుంచి దూరం చేసిందని భావించిన జగన్, ఇంఛార్జులుగా నాలుగు కొత్త ముఖాలను పంపి కొంత నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారనే చర్చ జరుగుతోంది. అయితే కొత్తవారితో పార్టీకి మైలేజీ రాకపోగా నియోజకవర్గాల్లో కొత్త గ్రూపులు పెరిగే అవకాశముందని సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. స్థానిక పరిస్థితుల పట్ల అవగాహన లేని ఐ ప్యాక్ చేసే సర్వేలు, చెప్పే థియరీలతో ఇష్టారీతిన మార్చేస్తున్నారని కొత్త వారికి తాము మద్దతు ఇవ్వకపోతే నెల రోజుల్లో మళ్లీ రివర్స్ కావాల్సిందనని పాత సమన్వయకర్తలు వాపోతున్నారు. ఆయనకు టికెట్ ఇస్తే ఓడిస్తాం..! మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేయగా చేనేత వర్గానికి చెందిన గంజి చిరంజీవిని వైసీపీ ఇంఛార్జిగా నియమించారు. అదే వర్గానికి చెందిన మాజీ మంత్రి మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల టికెట్ ఆశించారు. వారిని పట్టించుకోకుండా చిరంజీవిని నియమించడంపై కాండ్రు కమల వర్గీయులు గుర్రుమంటున్నారు. ఆర్కేను సముదాయించే బాధ్యత ఆయన సోదరుడు, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డికి అప్పజెప్పారు. ఆయన రంగంలోకి దిగి సముదాయించే ప్రయత్నం చేయగా ఆళ్ల రామకృష్ణారెడ్డి వినలేదు. పైగా ఆయన ముందే టైర్లు తగలబెట్టి ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. గంజి చిరంజీవికి టికెట్ ఇస్తే కచ్చితంగా ఓడిస్తామని హెచ్చరించారు. చేసేదిలేక అయోధ్యరామిరెడ్డి వెనుదిరిగారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL/2018/76380

బుధవారం 13 డిసెంబర్, 2023

## సంక్షేమం గురించి చంద్రబాబు కు మాట్లాడే నైతికత లేదు:జమ్మలమడక

**కాకినాడ సీటీ డిసెంబర్ 12 సీమకిరణం :** సంక్షేమం గురించి చంద్రబాబు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉందని, సంక్షేమం గురించి



మాట్లాడే నైతికత చంద్రబాబు కు లేదని సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డైరెక్టర్, ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ మహిళా విభాగం జోనల్ ఇంచార్చ్ జమ్మలమడక నాగమణి విమర్శించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏపీ రాజకీయాలకు చంద్రబాబు అనర్హుడని, ఆయనకు పరిపాలన దక్షత లేదని 2019 లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారని డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని అధికారం లోకి వచ్చిన చంద్రబాబు తరువాత వారికి పదివేల రూపాయలు పసుపు కుంకుమ అంటూ నాలుగు దఫాలుగా ఇచ్చిన వైనం ప్రజలు మర్చిపోలేదని ఈలాంటి వాడు ప్రతీ ఇంటికీ ఎంతమంది పిల్లలు వుంటే వారందరికీ పదిహేను వేలు ఇస్తాననటం ప్రజలను మభ్య పెట్టేందుకేనని అన్నారు.ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని సీఎం జగన్ ప్రభుత్వంపై విషపు రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-19 చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి సంక్షేమం అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. బాబు వస్తే జాబు వస్తుందనే మురిగి పోయిన సిద్ధాంతాలతో పాలనందించాడని, సీఎం జగన్ పాలన చూసి చంద్రబాబుకు ఈర్ష్య పుట్టిందన్నారు. పేద ప్రజలకు లబ్ది చేకూరితే చంద్రబాబు తట్టుకోలేని వ్యక్తి అని ఎద్దేవాచేశారు.

## అన్నదాన కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానం..

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 12 సీమకిరణం :** అన్నదాన కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు



పట్టణంలోని శివానగరంలో పురాతనమైన శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆలయ కమిటీ పెన్నం గోపీనాథ్, ఆర్. ఆర్. రామచంద్ర, బాసిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలుకుతూ వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గుడి యొక్క విశిష్టతను ఆలయ కమిటీ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ కార్తీక చివరి మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని దాతలు, కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్వహణ జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి రమారమి ఐదువేల మంది భక్తాదులు పాల్గొని అన్న ప్రసాదమును (అన్నదాన కార్యక్రమం) స్వీకరించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పట్టణ భక్తాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీక మాస అమావాస్య ప్రత్యేక పూజలు

**హొళగుంద డిసెంబర్ 12సీమకిరణం:** మండలంలోని దేవాలయాలలో కార్తీకమాసంలోనే ఆఖరి రోజు అమావాస్య సందర్భంగా ఆయా ఆలయాలలో భక్తులు




ప్రత్యేక పూజలను గావించారు. ఇందులో భాగంగానే దేవరగట్టులో వెలసిన శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామిని భక్తులు స్వామివారిని సందర్శించి స్వామివారికి ఆకు పూజ రుద్రాభిషేకం మహా మంగళహారతి బండారార్చన తదితర పూజలను నిర్వహించి స్వామి వారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అమావాస్య కావటంతో దేవరగట్టు ప్రాంతానికి ఆంధ్ర కర్ణాటక నుండి అశేష భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అదేవిధంగా మండల కేంద్రంలోని బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసపు ఆఖరి రోజున పురస్కరించుకొని భక్తులు కార్తీకదీపం ఆలయాన్ని అలంకరించి, రంగురంగుల దీపాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు అలాగే వచ్చిన భక్తాదులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు. అమావాస్య సందర్భంగా మండలంలోని సిద్దేశ్వరాలయం శ్రీ వీరభద్రేశ్వరాలయం మరియు పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను జరిపే స్వామివారికి నైవేద్యాలను సమర్పించారు. **ఎల్లార్తి షేక్షావలి,శాషావలి దర్గాలలో అమావాస్య ప్రత్యేక ఫాతిహాలు..** అమావాస్య సందర్భంగా ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి శేషావలి దర్గాలకు భక్తులు అశేషంగా తరలివచ్చి షేక్షావలి శేషావలి దాదాలకు ప్రత్యేక ఫాతిహాలను నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఎల్లార్తి గ్రామంలో భక్తులు అధికంగా వచ్చి శిక్షావలి శేషావలి బాబాలకు ప్రత్యేక ఫాతిహాలను జరిపి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

## వికలాంగులకు అండగా ఉంటాం

ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 12 సీమకిరణం :** వికలాంగులకు, వయోవృద్ధులకు జగనన్న ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని,వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక




ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు.మంగళవారం చిప్పగిరి లోని మండల కార్యాలయంలో అస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు, వయోవృద్ధులకు కంటి పరీక్షలు,చెవుడు,కాలు విరిగిపోయిన వారికి కర్నూలు నుంచి వచ్చిన ప్రత్యేక డాక్టర్లు పలు రకాల వైద్య పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షల అనంతరం అవసరం ఉన్న వికలాంగుల వారందరికీ కూడా వారికి ఉపయోగపడు కృత్రిమ అవయవముల పరికరాలను ప్రభుత్వం అందించుటకు ఉన్నతాధికారులు సిఫారసు చేస్తారన్నారు.ఈ వైద్య పరీక్షల వల్ల వికలాంగులకు పర్సెంటేజ్ ను బట్టి పింఛను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.వచ్చే జనవరి నుంచి కూడా వికలాంగులకు వయోవృద్ధులకు ప్రభుత్వం మరింత ఆదుకోవాలని మానవత దృక్పథంతో పింఛన్లను పెంచుతుందన్నారు. వికలాంగులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని మనకు అన్ని రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని వారు సూచించారు. ఎంపీడీవో కొండయ్య, ఈవో పి ఆర్ డి బాలన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ అస్పిరేషనల్ బ్లాకు అధికారి నరసింహులు అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

**రుద్రవరం డిసెంబర్ 12 సీమకిరణం :** న్యాయపరమైన అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ అంగనవాడి కార్యకర్తలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రుద్రవరంలోని శివాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు అంగనవాడి యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు,, ఏఐటియుసి ల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలకు జీతాలను పెంచాలని, గ్రాటివిటీ, రిటైర్మెంట్ బెన్ఫిట్ స్కీములను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న గ్యాస్ బిల్లులు చెల్లించాలని, పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రం కన్నా మన రాష్ట్రంలో అదనంగా జీతాలు ఇవ్వాలని అనేకసార్లు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేసిన ఫలితం లేకపోవడంతో నేటి నుండి అంగన్వాడి ఉద్యోగులందరూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. అందులో భాగంగానే రుద్రవరం మండలంలో అంగన్వాడీలందరూ తమ విధులు నిర్వహిస్తున్న సెంటర్లకు తాళాలు వేసి, రుద్రవరం మండల కేంద్రంలోని అమ్మవారి శాల నుండి ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా వెళ్లారు. రెవెన్యూ కార్యాలయం ముందు టెంట్ వేసుకొని దీక్షలకు కూర్చున్నారు. మరియు అంగన్వాడి యూనియన్ నాయకురాల్లు బేబీ, పద్మ, మనోజ, తిరుపాలమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల






ధరలుపెరిగాయని,తమకు ఇస్తున్న వేతనాలు మాత్రం పెరగలేదని, ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వడం తప్ప తమ డిమాండ్స్ పరిష్కరించడం లేదని ప్రధానంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రాష్ట్రం కన్నా అదనంగా ఎయ్యి రూపాయలు జీతం ఇస్తానని చెప్పి మాట తప్పడం జరిగిందన్నారు. అంగన్వాడీలకు గ్రాటివిటీ, పిఎఫ్, ఈఎస్ఐ స్కీములు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న గ్యాస్ బిల్లులను చెల్లించాలని అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించిన పరిష్కరించని ముఖ్యమంత్రి వివిధ రకాల స్కీములు సర్వేలు చేయమని పని భారం పెంచుతున్నాడని అన్నారు. అంగన్వాడి ప్రమోషన్లలో రాజకీయ జోక్యం పెరిగిపోయి అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. అనేకమార్లు తమ కార్మిక సంఘాల ద్వారా సంబంధిత అధికారులకు, ముఖ్యమంత్రి గారి కి విన్నపించుకున్నా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేక నేటి నుండి తాము విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టామన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి తమ సంఘాల నాయకులతో చర్చలు జరిపి తమ డిమాండ్స్ ను అంగీకరించాలని కోరారు. మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక ప్రజాసంఘాల నాయకులు , రాజకీయ నాయకులు న్యాయమైన తమ కోర్కెల పరిష్కారం కోసం తాము చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల నాయకురాలు రామ లచ్చుమ్మ, సువర్ణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన డిసిపి విశాల్ గున్ని

**విజయవాడ డిసెంబర్ 12 సీమకిరణం :** నగరంలో రౌడీషీటర్లపై నిఘా పెట్టి, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా వారికి కౌన్సెలింగ్, గ్రేవ్, పొక్సో, ఎస్సీ,ఎస్టీ కేసుల్లో






నిర్దేశిత సమయంలోగా చార్జిషీట్ కోర్టులో దాఖలు, మహిళలు, వృద్ధులు మిస్సింగ్ కేసులకు సంబంధించి, మద్యం,గంజాయి వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించాలని ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఆదేశాల మేరకు డిప్యూటీ పోలీస్ కమీషనర్ విశాల్ గున్ని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నందు పశ్చిమ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ డా.కె.హను మంతరావు సబ్ డివిజన్ ఇనస్పెక్టర్లు, మరియు ఎస్.ఐ.లతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ మాట్లాడుతూనగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుధారుల పట్ల రిసెప్షన్ లలో వున్నవారు మర్యాదగా వ్యవహరించాలి. గంజాయి కేసులలో కూడా నిర్దేశిత సమయానికి చార్జ్ షీట్ వేయాలని ఆదేశించారు. సిబ్బంది అందరు తమ విధులలో మెరుగైన పనితీరు చూపించాలని ఆదేశించారు. మహిళా సంబంధిత కేసులలో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని మరియు ఎక్కడా మహిళలపై ఈవ్ టీజింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.బ్లేడ్ బ్యాచ్, గంజాయిసేవించే మరియు అమ్మే వారిపై ప్రత్యేక నిఘా పెంచాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫుట్ పెట్రోల్లింగ్ నిర్వహించి అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.ఈ సమావేశంలో పశ్చిమ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ డా.కె.హనుమంతరావు సబ్ డివిజన్ ఇనస్పెక్టర్లు శ్రీనివాస్ కృష్ణ సురేష్ రెడ్డి సుబ్రమణ్యం మరియు ఎస్.ఐ.ల మరియు ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజా కార్యక్రమాలు ప్రారంభం

**హొళగుంద డిసెంబర్ 12సీమకిరణం:** ధనుర్మాస పూజా కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ నుండి జనవరి నెల 14వ తేదీ వరకు నిర్వహించబడతాయని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ




వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ మరియు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధనుర్మాసంలో ఆలయంలో ప్రత్యేకంగా సిద్దేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తాదులో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ సిద్దేశ్వర స్వామి కరుణ కటాక్షాలను పొందాలని వారు కోరారు.

## జనసేన ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం

నిబంధనలను ఎత్తి వేయాలి జనసేన నేత ముత్తా

**కాకినాడసీటీ డిసెంబర్ 12సీమకిరణం :** జనసేన పార్టీ ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అలాగే దివ్యాంగుల అభివృద్ధికి అడ్డుగా ఉన్న నిబంధనలను ఎత్తివేయాలని జనసేన పార్టీ కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడలోని సిద్ధార్థ నగర్లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులతో కలిసి



శశిధర్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఉన్న ఏటిమొగ ప్రాంతంలో సుమారు 200 మందికి పైగా దివ్యాంగులు ఉన్నారని వీరికి పథకాలు అందటం లేదన్నారు. గతంలో పెళ్ళికానుకకు సంబంధించి నేరుగా మనీ ఆర్డర్ ఇంటికి వచ్చేదని ప్రస్తుతం పలు నిబంధన వల్ల అవి దివ్యాంగులకు అందటం లేదన్నారు. వీరి అభివృద్ధి కోసం రుణాలను అందించి ఆదుకోవాలని సూచించారు. అలాగే వీరికి కాకినాడ సిటీలోనే ఇళ్ళు ఇచ్చేలా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. దివ్యాంగుల అభివృద్ధికి అడ్డుగా ఉన్న నిబంధనలను ఎత్తివేసేందుకు తన వంతు కృషి చేస్తానని శశిధర్ చెప్పారు. కాకినాడలో ఉన్న దివ్యాంగుల సమస్యలు ఒక్క జనసేన ద్వారానే పరిష్కారం జరుగుతాయని గ్రహించి వారంతా కలిసి జనసేన పార్టీకి కార్యాలయంకు చేరుకొని జనసేనాని పవన్ కళ్యాణ్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు బడే కృష్ణ, దారపు శిరీష, బర్రె అప్పారావు, విశ్వనాథపల్లి గంగాధర్, బలసాడి ఆదినారాయణ, కర్రి ఆదినారాయణ, మనోహర్ గుప్తా, కర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వీధిలో వైఏపీ నీడ్ జగన్ కార్యక్రమం

**ధర్మవరం డిసెంబర్ 12 సీమకిరణం** ధర్మవరం పట్టణం మున్సిపల్ 13వ వార్డు బ్రాహ్మణి వీధి సచివాలయం నందు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ






కార్యక్రమానికి భాగంగా జెసిఎస్ పట్టణ కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ... 2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక భగవద్గీత లాగా ఒక కురాన్ లాగా ఒక బైబిల్ లాగా భావించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన జగన్ మోహన్ రెడ్డి అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ ద్వారా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేశారు ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా వార్డు సంక్షేమ మరియు అభివృద్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించడం జరిగింది. వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, జి సి ఎస్ పట్టణ కన్వీనర్, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, వార్డు కౌన్సిలర్ స్వర్ణలత, వార్డ్ ఇన్చార్జిలు తీర్థాల రమణ స్వామి, చాంద్ భాష, నీలూరి ప్రకాష్, కోఆప్షన్ మెంబర్ షమీం, సుభాన్ సచివాలయ కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్స్, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి సీనియర్ నేత.కొట్టే శివకుమార్ పుట్టినరోజు వేడుకలు

అవధులు లేని అభినందనలతో ముంచెత్తిన పార్టీ శ్రేణులు

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 12 సీమకిరణం :** చిన్న గొట్టిగల్లు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొట్టే శివకుమార్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. మంగళవారం తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఇటు ప్రజలకు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎనలేని సేవలు చేశారని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధిని ఆంకాంక్షిస్తూ రాజకీయంగా మరి అంత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు పార్టీ కార్యకర్తలు అభినందించే నాయకుడు శివకుమార్ అని అలాంటి నాయకుడి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా టిడిపి సీనియర్ నాయకుడు భూషణ మాట్లాడుతూ శివకుమార్ లాంటి నాయకుడి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. శివకుమార్





మిత్రుడు శ్రేయోభిలాషి సుధాకర్ మాట్లాడుతూ. రాజకీయ అపరచానిక్యుడు అపరచతురుతుడైన కొట్టే శివ కుమార్ జన్మదిన వేడుకలు ప్రతి ఏటా జరుపుకోవాలని శివకుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని శివకుమారును అభినందించారు. అనంతరం కేకును కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
RNI APTEL / 2018/76380
జాతీయ తెలుగు దినపత్రిక



### ఆలూరు మండలంలో ప్రారంభమైన

# అంగన్వాడిల నిరవధిక సమ్మె

**అంగన్వాడి ల సమస్యను పరిష్కరించండి: సిఐటియు**

**ఆలూరు డిసెంబర్ 12 సీమకిరణం :** అంగన్వాడి ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో మంగళవారం నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు




అందరూ తమ సెంటర్లను మూసేసి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరుగుతున్నది. దానిలో భాగంగా ఆలూరు మండలంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాలుకా కార్యదర్శి జయశ్రీ మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26000/- రూపాయలు ఇవ్వాలని ,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు ఇవ్వాలని, అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలో చేయాలని వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ,ప్రభుత్వం సరఫరా చేసే వైయస్సార్ సంపూర్ణ పోషణ లో ఉండే వస్తువులు నాణ్యతమైనవి పంపించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని, వంటగ్యాసు, కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని తమకు ప్రభుత్వమే వంటగ్యాసు సరఫరా చేయాలని, ముఖ చిత్రం యాప్ రద్దుచేసి, అన్ని యాప్పు కలిపి ఒకే యాప్ గా పెట్టాలని, తమకు రావలసిన టి ఏ, డి ఏ బిల్లులు చెల్లించాలని ,ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి మండలాలకు సంబంధించిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న 33 సైనిక స్కూళ్లలో ప్రవేశాలు

**జనవరి 21న ప్రవేశ పరీక్ష**

**ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి: డి ఈ ఓ మీనాక్షి**

**కొత్తచెరువు డిసెంబర్ 12 సీమకిరణం:** దేశవ్యాప్తంగా ఉన్న 33 సైనిక స్కూళ్లలో ప్రవేశానికి జనవరి 21న పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి మీనాక్షి ప్రకటనలో తెలిపారు. 6, 9 తరగతుల్లో ప్రవేశానికి కేంద్రప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. 6వ తరగతి ప్రవేశానికి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 10 నుంచి 12 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. 9వ తరగతి ప్రవేశానికి వచ్చే ఏడాది మార్చి 31 నాటికి 13 నుంచి 15 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. ఈనెల 16వతేదీలోగా విద్యార్థులు పరీక్షా రుసుము చెల్లించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు రూ.500 ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుంద న్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు హెల్ప్ లైన్ నంబరుకు సంప్రదించాలన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు

**నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ డిసెంబర్ 12 సీమకిరణం :** మంగళవారం ఉదయం, గవర్నర్ పేట్ విజయవాడ నగర పాలక సంస్థ వెహికల్ డిపో పరిశీలించడానికి వెళ్లిన కమిషనర్





స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అక్కడున్న డ్రైవర్లతో మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తప్పవు అన్నారు.పారిశుధ్య నిర్వహణ రిత్య వెహికల్ డిపో నుండి బయలు దేరు వాహనాలకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంధనం చెల్లిస్తారు. అలా చెల్లించిన ఇంధనంను దుర్వినియోగం పరిచి సదరు డ్రైవర్లు అనధికారంగా అమ్మేస్తున్నారు అన్న విషయం కమిషనర్ కి తెలిసిన వెంటనే, ప్రాథమిక విచారణ లో వాహన డ్రైవర్లు ఇందనం ను దుర్వినియోగం పరచ్చినట్టు గా తెలిసిన వెంటనే వాహన డ్రైవర్లు బొల్లా సూర్య ప్రకాష్, మిందల జమల కేశవను విధులోంచి సస్పెండ్ చెయ్యడమే కాకుండా పోలీస్ కేసు నమోదు చేశారు. ఇంకా పూర్తి విచారణకై అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ సత్యవతి ఆదేశించారు ఈ సందర్భం గా వెహికల్ డిపో లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు మాత్రమే కాకుండా పోలీస్ కంప్లైంట్ కూడా ఇవ్వటానికి వెనకాడేది లేదని. పారిశుద్ధ నిర్వాహన కోసం కేటాయించిన వాహనాలు, దానిలో ఉన్న ఇంధనం ప్రతిదీ పారిశుద్ధ నిర్వహణకే ఉపయోగించాలని, పారిశుద్ధ వాహనలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉందని తద్వారా వాళ్ళు ఎటువైపు వెళుతున్నారో ప్రతిదీ రికార్డులో ఉంటుందని విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు.

# సూర్యారావుపేట ప్రజలకు ఇళ్ల పట్టాలు

**కాకినాడ రూరల్ డిసెంబర్ 12సీమకిరణం** ఎన్నో సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న కాకినాడ రూరల్ సూర్యారావుపేట గ్రామం మత్స్యకార ప్రజలకు



ఎమ్మెల్యే కన్నబాబు చొరవతో మోక్షం కలిగింది. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నవరత్నాలులో భాగంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదగా ఇళ్ల పట్టాలు అందజేశారు.దీంతో నివాస ప్రాంతంలో గృహం నిర్మించేందుకు మోక్షం కరిగినట్టు అయింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిట్టు, రూరల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గీసాల శ్రీనివాసరావు, ఎమ్మార్వో మురార్జీ, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మాట తప్పి మడమ తిప్పి విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ రెడ్డి

**పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి**

**లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను చైతన్య పరిచి ప్రజాగ్రహ ఉద్యమం చేపడతామని హెచ్చరించిన రంజిత్ కర్ణి**

**పత్తికొండ డిసెంబర్ 12సీమకిరణం :**

మండల కేంద్రం నందు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మరియు కర్నూలు బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంట పిలుపు మేరకు పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ణి అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పోలంకిరామస్వామి అద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజలకు పెనుభారంగా మారిన విధ్యుత్ చార్జీల పెంపు పై బీజేపీ నిరసన తెలుపుతూ తేరు బజార్ దగ్గర నుంచి నాలుగు స్థాంబాల కూడాలి వరకు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించి %వీ=ా% కి మరియు కరెంటు ఆఫీస్ నందు %ూణజు% కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలంకి రామస్వామి మరియు రంజిత్ కర్ణి మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో కరెంట్ ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తామని ప్రతి సభలో చెప్పిన మాటలు నేటికి ప్రజల చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయన్నారు. కాని నేడు అందుకు పూర్తి విరుద్దంగా సియం జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పి ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఏకంగా 8 సార్లు పెంచి ప్రజలపై బారం మోపుతూనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజున జగన్ రెడ్డి కరెంటు చార్జీలు పెంచమని, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు గురించి ప్రవచనాలు చెప్పారు, కాని నేడు అవన్నీ అబద్ధాలని నిరూపించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో ఏ ఒక్క రోజు సక్రమంగా విద్యుత్ సరఫరా కాలేదని, కానీ కరెంటు బిల్లుల మోత మాత్రం మోగుతుందన్నారు. ప్రభుత్వం వివిధ రూపాలలో విధ్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజల పై సుమారు 57 వేల కోట్ల రుపాయిల భారం మోపుతుంది.సుమారు 8




సార్లు విద్యుత్ టారీఫ్ పెంచడం జరిగింది.ట్రూ అప్ మరియు ఇంధన సర్ చార్జీల రూపంలో ప్రజల పై సుమారు 50 శాతం పైగా విధ్యుత్ బిల్లులలో అదనపు భారం మోపుతున్నారు.ప్రతి నెల బిల్లు జెనెరేట్ చేయడంలో జాప్యం వల్ల, ఎక్కువ రీడింగ్ రావడంతో, స్లాబ్ మారడంతో బిల్లు ఎక్కువ అయ్యి ప్రజల పై భారం పడుతుంది.స్మార్టు మీటర్లు సీమ రైతుకు ఉరితాళ్లుగా మారుతున్నాయి.మాట తప్పి మడమ తిప్పిన జగన్ రెడ్డి కి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ మోహన్ రెడ్డి కి యొక్క అవగాహనా రాహిత్యం ,ఆయన అహంకారం , ఆయన దోపిడి, ఈవాళ ఈ రాష్ట్రంలో విధ్యుత్ సంక్షోబానికి కారణం అని తెలియజేశారు. ముఖ్యమంత్రి భూపత్రాలు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలపై తన బొమ్మలు వేసుకోవడం కాదని, పెరిగిన కరెంట్ బిల్లులపై కూడా తన బొమ్మలు వేసుకునే ధైర్యం ఉందా అని వారు ప్రశ్నిం చారు. రాష్ట్ర ప్రభుత్వాలు బంది పోట్లలా వ్యవహరిస్తున్నాయని, పెరిగిన భారాలతో ప్రజాజీవనం కష్టంగా మారిందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీని జగన్ తుంగలో తొక్కా రని, 200 యూనిట్లలోపు




వినియోగదారులకు ఉచిత విద్యుత్ అని నమ్మించి దగా చేశారని ఆరోపించారు. ఒకపక్క రైతులందరూ కూడా విధ్యుత్ లేక బాధపడతా ఉంటె మరోపక్క తాడేపల్లి ప్యాలస్ మాత్రం వెలిగిపోతూ ఉందన్నారు. అసలే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కరువు కాటకాలతో అల్లాడుతుంటే మూలిగే నక్క పై తాటి కాయ పడ్డ చందంగా, విధ్యుత్ చార్జీలు పెంచడం కరెక్ట్ కాదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను చైతన్య పరిచి ప్రజాగ్రహ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ అసెంబ్లీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు, కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ మల్లేష్ నాయుడు, దండి మల్లికార్జున, పూన మల్లికార్జున, అరబోలు చంద్రశేఖర్, శంకరయ్య ఆచారి, లక్ష్మణ్ స్వామి, శాంతి, కోటి, రామలింగ, సురేంద్ర, నరేష్, నగేష్, శ్రీనివాస్, నాగ, సురేష్, చైతన్య జంగం, మనోహర్ చౌదరి, శ్రీధర్ గౌడ్, గోరంట్ల, ఇతర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఈశ్వర విషయమైన జ్ఞానమే యజ్ఞము

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**ఆస్పరి డిసెంబర్ 12సీమకిరణం** ఈ సృష్టిలో శాశ్వతమైనదేది, అశాశ్వతమైనదేది అనే సత్యాన్ని తెలిపేదే నిజమైన యజ్ఞమని దీనినే జ్ఞాన యజ్ఞము అని పేరని తిరుమల తిరుపతి





దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం, పుటుకులమర్రి గ్రామం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ధార్మిక సప్తాహాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు గ్రామగ్రామాన సనాతన భారతీయ వైదిక ధర్మ వ్యాప్తికోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలోని దేవాలయం కేంద్రంగా ప్రముఖులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండళ్ళను ప్రోత్సహిస్తూ, స్థానిక ఆలయాలలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ప్రవచకులు పి.వి.రమణమూర్తి చేసిన శ్రీమద్రామాయణంపై చేసిన ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్. విశాలక్ష్మి శివారెడ్డి,టి. జగన్నాథ్ రెడ్డి, వీరారెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, అర్చకులు జె. రంగస్వామి భజన గురువు కురువ లోకేశ్, భజన మండలి అధ్యక్షులు భాస్కర రెడ్డి, హార్మోనిష్టు కురవ సంజన్న, తబలిష్టు బోయ రామాంజనేయులు, ఈడిగ చిన్న సుంకన్న, బోయ నాగరాజు, కె.పెద్దాంజనేయులు, కె. లక్ష్మణ్ణతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మండల వాటర్ ట్యాంక్ నీళ్ళు రాకుంటే...

# ప్రజల ఊపిరి ఆగినంత పని అవ్వుతాది

**తాళ్ళపూడి డిసెంబర్ 12 సీమకిరణం :** మండలంలోని దాదాపు 11 గ్రామంలోని ప్రజలకు మండల కేంద్రమైన తాళ్లపూడి లోని శుద్ధిచేసిన గోదావరి నీటి జలాలే



త్రాగునీటిగా ఆధారం కోట్ల రూపాయల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను పంచాయతీ ఓవర్ హెడ్ ట్యాంకులు ద్వారా ప్రజలకు నీళ్లుసరఫరా అవుతున్నాయి.ఈ కోట్ల రూపాయల ప్రాజెక్ట్ మోటార్ పాడైనప్పుడల్లా వేలాది మంది ప్రజల గొంతు ఎండినట్లే గత కొంత కాలం క్రితం మోటార్ కాలిపోయి అదనపు మోటార్ లేక వరసగా మూడు రోజులు పాటు త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు. మండల ప్రాజెక్ట్ కు అదనపు మోటర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు అధికారులను తప్పుపడుతున్నారు కాగా 2019లో ప్రారంభించిన ఈ వాటర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం కాంట్రాక్టర్ ఆధీనంలో ఉందని సమాచారం కనుక అదనపు మోటార్ ని ఏర్పాటు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

### మద్యపాన నిషేధంపై వైసీపీ ప్రభుత్వాన్ని

# ప్రశ్నించిన టీడీపీ యువ గళం

**తాళ్ళపూడి డిసెంబర్ 12సీమకిరణం :** మద్యపాన నిషేధమంటూ అధికార అందలమెక్కిఈ రోజు మద్యం కంపెనీలకి ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన ఘనత ఈ జగన్ మోహన్



రెడ్డిది మద్యం కంపెనీలకి తాకట్టు పెట్టి వాటితో ప్రజలకి సంక్షేమ పథకాలు ఇవ్వటం ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అంతే కాదు కల్తీ బ్రాండ్లతో పేదవాడి ప్రాణాలతో చలగాటమాడుతూ ఈ రోజుకిమద్యపాన నిషేధం చెయ్యకుండా పేదవాడి ఆర్థికమూలలపై దెబ్బ కొట్టేవిధంగా మద్యం రేట్లు పెంచుకుంటూ పోతుంది ఈ ప్రభుత్వంఅంతే కాదు మద్యం అమ్మకాలు తగ్గాయని మాట్లాడుతున్నారు , నిజమే మద్యం అమ్మకాలు తగ్గి నాటు సారా , గంజాయి అమ్మకాలు పెరిగి యువత తప్పుదోవ పడుతుంటే పిల్లలు ప్రయోజకులు అవుతారు అనుకుంటే ఇలా మత్తుకి బానిస అయ్యారు అంటూఈ ఆంధ్ర రాష్ట్రం లో ప్రతి కుటంబం కన్నీరు మున్నీరు అయ్యి విలపిస్తున్నారు. ఇలాంటి దొంగ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన నిన్ను తప్పకుండ 2024 లో బుద్ధి చెప్పి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చెయ్యటానికి సిద్ధంగా ఉన్నారని చెపుతూ అన్నదే వరపేట స్థానిక మద్యందుకాణం దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆందోళన చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్ ,అనపర్తి ప్రసాద్ , మద్దుకూరి శంకర్ , తిగిరిపల్లి కనకరత్నం,చెన్నా సత్యనారాయణ, వల్లేపల్లి సతీష్ ,దండమూడి గాంధీ , దండమూడి శేషు ,వల్లభనేని రమేష్ ,తొండెపు భరత్ , కూచిపూడి నరేంద్ర, కూచిపూడి జగన్ , పోలోతు రాజు , రేగడామిల్లి పండు ,విరమళ్ళ బంగారాజు ,కూచిపూడి విజయ్, బోబ్బా మధు, పేరూరి రమణ, గంగులా సత్తిబాబు అనేకమంది కార్యకర్తలు ,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ద్వారా మరో సేవ కార్యక్రమం

**కొవ్వూరు డిసెంబర్ 12 సీమకిరణం :** మండలంలోని చిడిపి గ్రామంలో ఉన్న దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ద్వారా మరో సేవకార్యక్రమం జగ్గంపేట కాట్రావులపల్లి గ్రామానికి చెందిన జెట్టి అప్పలకొండ సుబ్బలక్ష్మి కుమార్తె పుష్ప పుట్టినరోజు సందర్భంగా 3,000



రూపాయలు విలువ చేసే మంచం,2 దిండ్లు, స్వీట్స్ ను రాజమండ్రి పట్టణంలోని నామవరం డి బ్లాక్ లో ఉన్న అమ్మ అందుల వికలాంగుల ఆనాధాశ్రమానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాళ్లపూడి సిరి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ భాను అన్న, తొర్లపాటి రాజీవ్, ప్రత్తిపాటి అబెడ్నెగో పాల్గొన్నారు.

# కొండ ప్రాంతాలు అభిరుద్ది జరిగింది వైసీపీ తోనే :దేవినేని అవినాష్

**విజయవాడ డిసెంబర్ 12 సీమకిరణం :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 99 శాతం పైగా ఎన్నికల హామీలను అమలు చేసి కొండ ప్రాంతాలు అభిరుద్ధి చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జనరంజక పాలన అందిస్తున్నారు కాబట్టే నేడు వైసీపీ నాయకులు దమ్ముగా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం అని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, 27వ సచివాలయంల పరిధిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిస్ ప్లై బోర్డుని ఆవిష్కరించి, అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గత ప్రభుత్వ వైఫల్యాలను నాలుగున్నర సంవత్సరంలో జగనన్న ప్రభుత్వం చేకూర్చిన మేలుని అవినాష్ వివరించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ, ఈ నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరుణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని



అందరికీ క్షుణ్ణంగా తెలియుజెప్పేలా అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వానికి – వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు గౌరవ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు.జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి,మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అని అవినాష్ పేర్కొన్నారు. గతంలో ఈ 2వ డివిజన్ కొండ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఎటువంటి అభిరుద్ది చేయలేదు అని అవినాష్ విమర్శించారు. పొద్దున్న లేస్తే ఈనాడు, ఆంధ్రజ్యోతి మిగతా తోక పేపర్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద విషం చిమ్ముతున్నాయి. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు నాడు ఇవ్వలేని భవిష్యత్తు గ్యారెంటీ ఇప్పుడు ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు. మాట ఇచ్చి మోసం చేయడమే చంద్రబాబు గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీమతి బెల్లం దుర్గా, 2వ డివిజన్ కార్పొరేటర్ ఆంబడిపుడి నిర్మలా కుమారి, అధ్యక్షులు కోటి నాగులు, ఎన్టీఆర్ జిల్లా వర్క్ డైరెక్టర్ మోయిన్, ఎస్సీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ చంద్ర కిరణ్, మండల ఇంఛార్జి జగ్గా, క్లస్టర్ ఇంచార్జి ప్రభు, రాఘవయ్య, సైదులు, చెన్ను, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380
బుధవారం 13 డిసెంబర్, 2023

## పేదల భూములపై వైకాపా
# గద్దలు కన్నేశాయి

**రెవెన్యూ అధికారుల ద్వారా ఏకంగా 411ఎకరాలకు ఎసరు పెట్టారు**
**మీరు చెప్పినట్టు చేయకపోతే.. కలెక్టర్నైనా బెదిరిస్తారా**
**ధర్మవరంలో సాగుతున్న ఈ అరాచకానికి ముగింపు పలుకుదాం**
**భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**

**ధర్మవరం డిసెంబర్ 12 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో గతంలో పేదలకు పంచిన భూములపై వైకాపా గద్దలు కన్నేశాయని టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు.




బత్తలపల్లి మండల కేంద్రంలోని మారుతినగర్ పరిసర ప్రాంతాల్లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అందులో ఉన్న పథకాల గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి పథకాలు వచ్చే అవకాశం ఉందని.. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చాక కలిగే లబ్ధి గురించి తెలియజేశారు. స్థానికులు శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. రోడ్లు సరిగా లేవని.. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు రోడ్డు పైకి వస్తోందన్నారు. అలాగే నీటి సమస్య కూడా ఉందని శ్రీరామ్ తో అన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పడుతున్న కష్టాలు పరిష్కరించాల్సిన నేతలు.. భూములు కాజేయడంపై దృష్టిపెట్టారన్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం అంటూ ప్రతి రోజు తిరిగే ఎమ్మెల్యేకు ఇలాంటి సమస్యలు కనిపించడం లేదా అని నిలదీశారు. మరోవైపు బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో వైసీపీ నాయకులు ఏకంగా 411ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని శ్రీరామ్ ఆరోపించారు. గతంలో ఇక్కడ పేదలకు ఇచ్చిన భూమిని వారు సాగులో లేరన్న సాకు చూపి అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారన్నారు. కానీ వాటిని మళ్లీ వైసీపీ నాయకులకు కట్టబెట్టేందుకు ఒక ప్లాన్ ప్రకారం కథ నడిపారన్నారు. దీనిని కలెక్టర్ గుర్తించి.. తహసీల్దార్ కు నోటీసులు ఇస్తే కానీ ఈ విషయం బయటకు రాలేదన్నారు. గతంలో కూడా తహసీల్దార్ చేసిన పనులకు నోటీసులు వచ్చాయని.. ఇప్పుడు కూడా అలాంటి తప్పులే చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు చెప్పినట్టు చేస్తూ పోతే భవిష్యత్ లో ఇబ్బంది పడేది మీరేనన్నారు. పైగా ఇలాంటి అధికారిని కాపాడేందుకు ఇక్కడున్న నేత ఏకంగా కలెక్టర్ పై కూడా ఒత్తిడి తెస్తున్నారంటే వీరి దౌర్జన్యం ఏ విధంగా ఉందో అర్థమవుతోందన్నారు. భూమి లేని పేదవాడికి భూమి ఇస్తే.. దానిని కాజేయాలనే ఉద్దేశ్యంతో తిరిగి స్వాధీనం చేయించుకుని ఇలా కుట్రకు తెరలేపారన్నారు. అధికార పార్టీ నాయకుల భూదాహానికి హద్దే లేకుండా పోయిందని.. శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇష్టం వచ్చినట్టు భూములు కాజేస్తే.. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చాక విచారణ చేయించి తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్నది మర్చిపోవద్దని హెచ్చరించారు. రైతులకు, పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు..

## చట్ట ప్రకారమే భూ పంపిణీ చేశాం

**: తహసిల్దార్ యుగేశ్వరి దేవి**

**ధర్మవరం డిసెంబర్ 12 సీమకిరణం:** ప్రభుత్వ నియమ నిబంధనలు, చట్టం ప్రకారమే ఎనిమిదవ విడత భూ పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ యుగేశ్వరి దేవి పేర్కొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ దినపత్రికలో "భారీ భూ పందేరం" అంటూ అసత్య ప్రచారంతో కూడిన కథనాన్ని కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ఆదేశాలు ప్రకారమే తాను చట్టపరంగా విచారణ చేపట్టి భూ పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో ఎటువంటి అక్రమాలు, అన్యాయాలు జరగలేదని వారు స్పష్టం చేశారు. 2022 సెప్టెంబర్ లో అర్హులైన శివాజీ జమేదారులకు 8వ విడత భూ పంపిణీ కింద సాగు పంపిణీ చేయమని జిల్లా యంత్రాంగం ఆదేశించడంతో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న శివాయిజ మేధారులను గుర్తించామన్నారు. ఈ గ్రామ సభలో కొందరు రైతులు తాము ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్నామని కానీ సదరు భూమిని ఇంతకు మునుపు వేరే వారికి డీ పట్టాలు ఇచ్చారని చెప్పడం జరిగిందన్నారు. దీంతో పట్టా షరతులు ఉల్లంఘన కింద తమకు హక్కు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. తదుపరి అప్పటి ఆర్డిఓ దృష్టికి తీసుకుని వెళ్ళగా అసైన్మెంట్ బదిలీ నిషేధ చట్టం మేరకు సదరు భూములు స్వాధీనం చేసుకొని సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం అంతా కలెక్టర్ ఆదేశాల మేరకే తాను విధులు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఓ దినపత్రికలో అవాస్తాల కథనం ప్రచురించడం విచారకరమని, వివరణ లేకుండా ఇటువంటి కథనాలు రాయడం సరైన పద్ధతి కాదని, కక్ష సాధింపు ధోరణితో ఒక దళిత మహిళ అధికా రినిగా వేధించడం సమంజసం కాదని వారు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆశీస్సులతో మహా అన్నదానం

**గుంతకల్లు డిసెంబర్ 12 సీమకిరణం :** మండల పరిధిలోనికసాపురం గ్రామం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్యాన్నదానం 312 వ రోజు మల్లికార్జున సైకిల్ స్టోర్స్ రామకృష్ణ ,లక్ష్మీదేవి దంపతుల చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది.అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ




అన్నదాన వితరణ కార్యక్రమం లో మేము పాలుపంచుకోవడం మా జన్మ జన్మల పుణ్యంగా భావిస్తున్నాం ఈరోజు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవాలయ నిర్మాణంలోని ఇంత పెద్ద ఎత్తున నిత్య అన్నదాన కార్యక్రమం జరగడం ఇది మహా అద్భుతం ఎక్కడా జరిగినది ఎప్పుడూ చూడనిది నిజంగా ఆ లక్ష్మీనారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులతోనే జరుగుచున్నది ఇంతటి సంకల్పంతో చేస్తున్నటువంటి తలారి పరుశురాముడు శకుంతల దంపతుల చేతుల మీదుగా మహా అద్భుతమైనటువంటి క్షేత్రం నిత్య అన్నదానం జరగడం ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తూ కడుపునిండా భోజనం పెడుతున్నటువంటి ఈ పుణ్య దంపతులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్వామి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండేలా చూడాలని కోరారు అనంతరం పరశురాముడు మాట్లాడుతూ ఈరోజు కార్తీక అమావాస్య కావడంతో పెద్ద సంఖ్యలో భక్తాతలు రావడం అన్న ప్రసాదాల స్వీకరించి ఆలయ నిర్మాణాన్ని సందర్శించి వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు అలాగే జరిగే రోజుల్లో ఆలయంలో జరిగే ప్రతి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవారి భక్తాతలు పెద్ద సంఖ్యలో రావాలని స్వామి అమ్మ వారి ఆశీస్సులు పొందాలని కోరుచున్నాము ఈ దైవ పుణ్యకార్యములో అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి, ఓం శాంతి ప్రసాద్ ,సత్య, మురళి ,శివరత్న, అనుమప్ప ,శశికళ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం కై ప్రచార జీపు జాత

**కే జగన్నాథం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం**

**ఎమ్మిగనూరు డిసెంబర్ 12 సీమకిరణం** పట్టణంలో డిసెంబర్ 18 19 తేదీలలో జరగబోతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పదవ జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ప్రచార జీపు జాతను ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రాంతం నిత్యం వలసలతో రైతు కుటుంబాలు జీవనంకై ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న %=ణూ% కుడికల నిర్మాణాన్ని పూర్తిచేస్తే వలసలను కరువును పారదొరలచ్చని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో రైతుల వేసిన పంటలకు వర్షాలు లేక పొలంలోనే ఎండిపోవడం జరిగిందని, దీనివల్ల రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలని అదే విధంగా ఈ జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి వేదవతి ప్రాజెక్ట్ గుండ్రేవుల



ప్రాజెక్టు ఆర్డిఎస్ కుడికల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరులో జరుగుతున్న పదవ రైతు సంఘం జిల్లా మహాసభల్లో నేటి రైతన్న ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభల విజయవంతం కోసం పెద్ద ఎత్తున రైతులు జిల్లా నలుమూల నుండి తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. జీపు జాత ఎమ్మిగనూరు మండలంలో కనుగొట్ల తిమ్మాపురం దైవం దీన్నే ఏనుగు బాల పెసలదిన్నె పార్లపల్లె గువ్వల దొడ్డి ఎర్రకోట గుడికల్లు కందనాతి కడివెల్ల మాస్మం దొడ్డి వనవాసి మల్కాపురం వెంకటగిరి హనుమాపురం తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మంత్రాలయం నియోజవర్గ నాయకులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి బి టి చిన్నన్న మండల సహాయ కార్యదర్శి రాజీవ్, నర్సింలు, సుంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వెల్ఫేర్ అసిస్టెంట్ పై
# చర్యలు తీసుకోవాలి

**నందవరం డిసెంబర్ 12 సీమకిరణం :** నందవరం మండలం పూలచింత గ్రామంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ సరైన విధులు నిర్వహించకుండా వున్న రాజశేఖర్ పై చర్యలు



తీసుకోవాలని పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సరైన సమయపాలన పాటించ కుండా ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన గ్రామ వార్డు సచివాలయాలను నిర్మించి అందులో ఉద్యోగ అధికారులను నియమించి ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించడం జరిగింది.కానీ పూలచింత గ్రామంలో ప్రజలకు ఈయన పేరు కూడా తెలియదు,అందుబాటులో లేకుండా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ తన ఇష్టానుసారం ప్రభుత్వ విధులకు దుమ్మా కొట్టి ఎప్పుడొస్తాడో ఎప్పుడు పోతాడో తెలియదు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయలకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం ఈ గ్రామ వార్డు సచివాలయ శాఖలో ఫేషియల్ యాప్ హాజరు పెట్టినా కూడా అధికార విధులకు తుంగలో తొక్కి తూట్లు పొడుస్తున్న ఇలాంటి ఉద్యోగిపై మండల అధికారులు స్పందించి ఇలాంటి వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని మండల అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తామని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లో తీసుకెళ్తాం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ రామ్ గౌడ్**

**తుగ్గలి డిసెంబర్12సీమకిరణం** గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్



గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.ఈ పథకం వల్ల ఇంటిలోనే ప్రతి ఒక్కరు రూ 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పొందవచ్చని ఆయన అన్నారు.అలాగే సుకన్య సమృద్ధి యోజన పథకం,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద పేదలకు ఇల్లు,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా,ఉజ్వల యోజన కింద ఎల్ఈడి బల్బులు పంపిణీ, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం,పేదలకు ఉచిత బియ్యం ఉచితంగా పంపిణీ తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన అన్నారు.ప్రస్తుతం జరిగిన పలు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో బిజెపి పార్టీ విజయం సాధించడం రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీ విజయానికి నాంది అని ఆయన అన్నారు.దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు.దేశం అభివృద్ధి కోసం బిజెపి పార్టీని మరోసారి కేంద్రంలో గెలిపించేందుకు దేశ ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురుచూపులు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 12 సీమకిరణం:** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న 127 అభివృద్ధిపనులకు సంబంధించిన బిల్లులు 41 కోట్ల రూపాయల పెండింగ్లో ఉండడంతో కాంట్రాక్టర్లు తల డిల్లుతున్నారు.



బిల్లులు రాకపో వడంతో పనులు నిలిచిపో యాయి. నగరంలో జరుగుతు న్న కోట్లాది పనులకు గతంలో 60 మంది కాంట్రాక్టర్లు పనిచేసేవారు అయితే బిల్లు రాకపోవడంతో రెగ్యులర్గా 15 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఒక్కొక్కరి బిల్లులు 60 లక్షల నుండి కోటి 30 లక్షల వరకు బిల్లులు పెండింగు ఉన్నట్లు సమాచారం. కర్నూల్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, పార్కులు, డివైడర్లు, ఫుట్ పాసులు, స్టేడియంలు ఉన్నాయి. ఈ పనులకు ముడి సరుకులుగా సిమెంటు, కంకర, ఇసుక, కడ్డీలు, యంత్రాలు ముఖ్యంగా కావాల్సి ఉంటుంది. అన్ని పెట్టుకొని పనులు చేసే కాంట్రాక్టర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు వస్తే డబ్బులు రొటేషన్అయి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బిల్లులు రాకపోవడంతో సిమెంటు, ఇసుక, కంకర, కడ్డీలు, ఇచ్చేవారు బిల్లు వచ్చినప్పుడు ఇస్తామంటే నిలబడే వారు ఉన్న వారం వారం పనిచేసే కూలీలకు మాత్రం తప్పనిసరిగా వారి కూలీ ఇవ్వాల్సిందే. గతంలో అప్పులు చేసి బిల్లులు రాక కాంట్రాక్టర్లు తమ స్థలాలు, పొలాలు అమ్ముకున్న రోజులు కూడా ఉన్నాయి. గతంలో పని చేస్తే వెంటనే బిల్లులు చేసి చెక్కులు రాసి ఇచ్చేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి బిల్లులు చేసి ప్రభుత్వ ఖాతా అయినటువంటి సి ఎఫ్ ఎం ఎస్ లో వేస్తారు. ప్రభుత్వం మంజూరు చేసి బిల్లులు వేస్తే నేరుగా కాంట్రాక్టర్ల ఖాతాలో పడతాయి. బిల్లులు చేయాలంటే కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు మామూలు ఇచ్చుకోవాల్సిందే.మామూలు ఇచ్చుకోవాలంటే పనుల్లో నాణ్యత లేకుండా చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. నాణ్యత లోపాలతో పనులు పూర్తికాకముందే కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉంది. బిల్లుల కోసం పున్నమి చంద్రుడిలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది.కర్నూల్ నగరంలో 52 వార్డులు ఉంటే అన్ని వార్డులలో పనులు జరగడం లేదు. డబ్బులు మిగిలే ప్రాంతాల్లో మాత్రమే కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. దీనితో కార్పొరేటర్లు తమ వార్డులలో కూడా పనిచేయాలని కౌన్సిల్ సమావే శాల్లో మేయర్ పై ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఇల్లులకు సంబంధించిన డబ్బులు కాంట్రాక్టర్ల ఖాతాలో వేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

## బిసివై పార్టీ అధినేతను అడ్డుకుంటున్న వైసిపి ప్రభుత్వం

**బిసివై పార్టీ ఆలూరు నియోజకవర్గ నేత మోహన్ ప్రసాద్**

**హొళగుంద డిసెంబర్ 12సీమకిరణం:** బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బో డే రామచంద్ర యాదవ్ ఏలూరు,ప్రకాశం జిల్లాలో,కర్నూలు జిల్లా పత్తికొండ లో ఈ నెల 10 న కార్తీక వన భోజన సభలకు వచ్చేందుకు గాను అనుమతి కోరిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి మూడు కార్తీక వన భోజనం కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా చేశారని బిసివై పార్టీ ఆలూరు నియోజకవర్గ నేత మోహన్ ప్రసాద్ ఆరోపించారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మా నాయకుడు సామాన్య వ్యక్తి కాదని...పులివెందులకు వెళ్లి ఏకంగా సీఎం పైనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దమ్మున నాయకుడన్నారు. ఇలాంటి నీచమైన రాజకీయాలకు పాల్పడటం



సరికాదన్నారు.ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.బీసివై పార్టీ అంటే ఎందుకంత భయం అని ప్రశ్నించారు.రాజకీయాల్లో డైర్యంగా,బహిరంగంగా ఎదుర్కోవాలే తప్ప ఇలా అణగదొక్కేలా చేయటం సరికాదన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ప్రతి గడపకు సంక్షేమం చేరువ కావాలి అదే జగనన్న లక్ష్యం

**200వ రోజు చేరుకున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం...పాల్గొన్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**




**కావలి డిసెంబర్ 12 సీమకిరణం :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప కుమార రెడ్డి 2 వ వార్డ్ లో మంగళవారం నిర్వహించారు. వార్డుకి వచ్చిన ఎమ్మెల్యేను 2వ వార్డు ఇంచా ర్జులు ఎండి మునీర్ , జని భాష, నజీర్ భాష, షేక్ వలి, సన్ని బోయియా శ్రీనివాసులు యాదవ్ మూడోవ వార్డు ఇంఛార్జి మండలి కృష్ణ రావు,మైనారిటీలో నాయకులు, షఫీ, ఆన్సర్, నాయాబ్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇం టింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకా లను వివరిస్తూ అర్హులైన వారు ఎవరైనా వుంటే వారికి ఎవరి కైనా పథకాలు రాకుంటే అలాంటి వాటికి పరిష్కరించాలంటూ సచివాలయం ఉద్యోగులను ఎమ్మెల్యే రామిరెడ్డి ఆదేశించా రు.ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి గ్రామాల్లో, పట్ట ణాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అని ,ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని తెలి పారు.ఇంక కొంత మందికి ఎక్కడైనా సాంకేతిక కారణాల వల్ల రాలేని వారికి వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని చెప్పారు.పాదయాత్రలో ఇచ్చిన హామీల్లోఇప్పటికే 99 శాతం మేర నెరవేర్చిన ఘనత మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుంది అని చెప్పారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అలాంటి నాయకున్ని మళ్ళీ మనం ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషం గా పార్టీ లకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం జరుగుతుంది అని కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైయస్సార్ పార్టీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కావలి పట్టణా అద్యక్షుడు కేతి రెడీ శివకుమార్ రెడ్డి, పతన ఫ్లోర్ లీడర్ నారాయణ, నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, కుందిత్తి దంపతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, నాగ చారి, మహేంద్ర యాదవ, పరసు మాల్యాద్రి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ధనలక్ష్మి,శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, వంశీ, శ్రీనాథ్ రెడ్డీ, వాలంటరీ, సచివాలయం ఉద్యోగులు, మునిసిపల్ అధికారులు, ఏ ఎన్ ఎం లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, మెప్మా అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



## బహిరంగ సభను జయప్రదం చేయండి

**కే పి నారాయణస్వామి**

**ఆలూరు డిసెంబర్ 12 సీమకిరణం :** ఈనెల 15,16,17వ తేదీలలో జరిగే ఏఐకెఎస్ ఆల్ ఇండియా రైతు కౌన్సిల్ సమావేశాలను, భారీ బహిరంగ సభను జయప్రదం



చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్ రాధా కృష్ణ కోరారు. ఆలూరు జ్యోతిబసు భవన్లో గోడ "పత్రికలను విడుదల చేసారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు రై తు సమస్యలను పరిష్కరిం చకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధికేంట్లకు పెంచి నడ్డివిరుస్తు,వాతా వరణ మార్పులతో పంటలు పండక, వచ్చిన కాస్తో కూస్తో పంటకు గిట్టు బాటు ధరలు లేక, బోరులకు మీటర్లు బిగిస్తున్న ప్రభుత్వాల గుదిబండను రైతు మీదవేసి నాశనం చేస్తున్న ప్రభుత్వాలకు పోరాటాలతోనే సమాధానం చెప్పాలన్నారు. అందులో భాగంగానే అఖిల భారత రైతు సంఘం కౌన్సిల్ సమావేశాలు కర్నూలు నగరం లో జరగబోతున్నాయని ఈ సభలు జరగడం ద్వారా వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదప డుతుందని తెలిపారు. సభల విజయవంతం కోసం కార్మిక వర్గం విరాళాలు ఇచ్చి సభలు, సమావే శాలను జయప్రదం చేయాలన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి. నారాయణ స్వామి, షాకీర్,క్రిష్ణ,నాగరాజు,వీరేష్ డివైఎఫ్ఐ నాయకులు మైన,గోవర్ధన్ పాల్గొన్నారు.

### మంత్రి జయరాం సహకారంతో...

## మొలగవల్లి గ్రామంలో రోడ్లకు మోక్షం

**ఆలూరు డిశంబరు 12 సీమకిరణం :** మండలం లోని మొలగవల్లి గ్రామంలో పలు కాలనీలో సిసి రోడ్ల పనులు కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో



చురుకుగా కొనసాగుతున్నాయి గ్రామ సచివాలయ నిధులతో స్థానిక మసీదు దగ్గర నుంచి మందిరం వరకు 2,3, వార్డుల్లోని బీసీ కాలనీలో నాణ్యతతో కూడిన సిసి రోడ్లు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి ఈ రోడ్డు కొన్ని సంవత్సరాలుగా చాలా అధ్వానంగా ఉన్న ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లుగా పెడచెవిన పెట్టాయని వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ప్రత్యేక చోరువ తీసుకుని మా బాధలు అర్థం చేసుకొని గ్రామంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందని పనులు చురుకుగా కొనసాగుతున్నాయని కాలనీవాసులు గుమ్మనూరు జయరాం కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మొలగవల్లి వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చారి లక్ష్మిరెడ్డి, కంది గోవిందు, ఆలూరు సొసైటీ డైరెక్టర్ మారెప్ప, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జొహరాపురం వెంకటేష్, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### పిడిఎస్ఓ రాయలసీమ కన్వీనర్ పేరుతో వ్యవహరిస్తోన్న కత్తి ఓబులేసుకి,

## మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదు

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ)**


**అనంతపురం డిసెంబర్ 12 సీమకిరణం :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో విద్యారంగ సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా




పనిచేస్తున్నది. ఇందులో భాగంగా విద్యా, ఉపాధి రంగాల సమస్యలపై PDSO, NYS రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర సదస్సును డిసెంబర్ 22 తేదీన నిర్వహిస్తున్నాం. ఇంతలో విద్యార్థు లను, ప్రజలను గందరగోళపరిచే విధంగా పిడిఎస్ఓ సంస్థ పేరుతో ఒక కరపత్రం మా రాష్ట్ర కమిటీ దృష్టిలోకి వచ్చింది. డిసెంబర్ 16,17 తేదీల్లో పిడిఎస్ఓ ఆధ్వర్యంలో విజయవాడలో సదస్సు జరుపుతున్నట్టు ఆ కరపత్రంలో ఉంది. సదస్సు నిర్వాహకుడిగా, రాయలసీమ జిల్లాల కన్వీనర్గా కత్తి ఓబులేసు పేరు ఉంది. కడప జిల్లా ప్రొద్దటూరుకు చెందిన ఓబులేసు రాయలసీమ జిల్లాల్లో పిడిఎస్ఓ సంస్థ పేరుని ఉపయోగించుకొని విద్యా సంస్థల యాజమాన్యాలు, వ్యాపారస్తుల దగ్గర నుండి డబ్బు వసూలు చేస్తూ ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నట్టు, ఇదివరకే కడప జిల్లాలో ప్రొద్దుటూరులో కూడా సంస్థ పేరుతో పలు అక్రమాలకు పాల్పడినట్టు తెలిసింది. కత్తి ఓబులేసు పిడిఎస్ఓ సంస్థ పేరుతో చేపట్టే కార్యక్రమాలకు, చర్యలకు, మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ అనంతపురం కమిటీగా విద్యార్థులకు, ప్రజలకు, మేధావులకు, విద్యా సంస్థల యాజమాన్యాలకు స్పష్టపరుస్తున్నాం. విప్లవ, ప్రగతిశీల, అభ్యుదయ సంస్థల పేర్లను దుర్వినియోగపరుస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న కత్తి ఓబులేసు లాంటి వ్యక్తులను ప్రశ్నించి నిలదీయాలని అనంతపురం పిడిఎస్ఓ కన్వీనర్ అశోక్ కుమార్ సాకే ప్రకటన ద్వారా విద్యార్థులకు, ప్రజలకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సంజీవ్ రాజు, కమిటీ సభ్యులు సందీప్, జస్వంత్, సన్నీ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ప్రిన్స్ వహాబ్

**ఎమ్మిగనూర్ డిసెంబర్12సీమకిరణం :** కుటుంబ పోషణ కొరకు తోపుడు బండిపై పాత సామాన్లకు కొత్త సామాన్ల వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు



పట్టణంలోని వీవర్స్ కాలనీ ఇండివిలేజ్ వద్ద బండితో వెళ్తూ ఉన్నట్టుండి కింద్ పడి పోయాడు. అదేసమయంలో అటుగా వెళ్తున్న పట్టణానికి చెందిన ఏఆర్ స్పోర్ట్స్ షాప్ యజమాని ప్రిన్స్ వహాబ్ మినరల్ వాటర్ బాటిల్ కొనుగోలు చేసి వెంటనే నీళ్లతో అతని ముఖాన్ని కడిగి అతనికి సపర్యలు చేసి మరోసారి తనలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నాడు. అయితే ఈఘటన జరిగినప్పుడు అటుగా చాలా మంది చూస్తూ వెళ్లిపోడం బాధాకరమని ప్రిన్స్ వహాబ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మేలుకున్న వృద్దుడు నీవు ఎవరో తెలీదు అంటూ కృతజ్ఞత భావాన్ని తెలిపాడు. పొట్ట కూటి కోసం తిరగాల్సి వస్తుందని పొట్టకు చేతులు చూపించాడు.

# పూర్వ విద్యార్థులు రమణ మహర్షి అనాథ ఆశ్రమంలో అన్నదానం

**యాడికి డిసెంబర్ 12 సీమకిరణం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తాడిపత్రి మండలం ఆవుల తిప్పాయిపల్లి గ్రామంలోని రమణ మహర్షి అనధాశ్రమంలో అనాధ చిన్నారులకి అన్నదాన చేశారు. గత సంవత్సరం ఇదే రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అపూర్వ సమ్మేళనానికి మా ఆహ్వానం మేరకు వచ్చిన మా గురువు ఖాజావలి స్వర్గస్తులైనందున అయన జ్ఞాపకార్థంతో పాటు వార్షికోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు మా వంతు సేవ చేసినట్లు తెలిపారు. ముందుగా గురువు ఖాజావలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులు విజయ్ కుమార్, రు. 5000, షేక్షావలి రు. 4000, జోగిరెడ్డి రు. 2000, గోవిందురెడ్డి రు. 2000, ప్రసన్న కుమార్ రు. 2000, తిరుమలరెడ్డి రు. 2000, రవ్వా మహేష్ రు. 1400, గుండా



సుధాకర్ రు. 1300, సూర్యనారాయణ రు. 1000, చెన్నమయ్య రు. 1000, పుల్లారెడ్డి రు. 1000 అందజేశారు. వారిచ్చిన డబ్బులతో అనాధ పిల్లలకి భోజన వసతి కోసం 10 పాకెట్లు బియ్యం, 2 పాకెట్లు కంది బాల్లు అందజేశారు. దేవరకొండ శ్రీనివాసులు ఆశ్రమంకు ప్రిడ్జి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు, ఆశ్రమంలోని పిల్లలు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జోగిరెడడ్డి, కుమార్, గుండ సుధాకర్, నారాయణ స్వామి, శ్రీనివాసులు, షేక్షావలి, గోవిందురెడ్డి, వెంకటలక్ష్మిరెడ్డి, రంగస్వామి, సూరి, రవికాంత్ రెడ్డి, జనార్దన్, వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు రమణ మహేష్ లు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం

**జనసేన నేత దాసరి రవిశంకర్**

**కడప ఏడురోడ్లు డిసెంబర్ 12సీమకిరణం:** విశాఖ టైకూన్ కూడలి మూసివేతకు నిరసనగా శాంతి యుతంగా జనసేన చేపట్టిన మహా ధర్నాకు మద్దతు తెలపడానికి వస్తున్న పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జనసేన పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు ప్రజల ఇబ్బందులపై శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు కూడా ప్రతిపక్ష పార్టీలకు లేదా అని ప్రశ్నించారు



ఈ అరెస్టును తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఖండించినట్లు గుర్తు చేశారు ప్రజా సమస్యల పై ఉద్యమాలు, పోరాటాలు చేసే అవకాశం కూడా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తంచేశారు పరిస్థితి ఇలాగే ఉంటే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## యాచకులకు దుప్పట్లు పంపిణీ

**కడప సిటి డిసెంబర్ 12సీమకిరణం:** వృద్ధాప్యంలో అనాధలై చలిలో రోడ్లపై నిద్రిస్తున్న యాచకు లకు శాంతి సేవా సొసైటీ నాలుగవ ఆవిర్భావ దినోత్సవం, క్రిస్మస్ పండుగ, గ్లోరీ



సెక్యూరిటీ ఏజెన్సీ అధినేత అయ్యూరి మునెయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని, గ్లోరీ ఏజెన్సీ వారి ఆర్థిక సహాయంతో మంగళవారం నగరంలోని వివిధ కూడళ్లలో నిద్రిస్తున్న యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, ఏజెన్సీ అధినేత అయ్యూరి మునెయ్య లు తెలిపారు సమా జంలో మన చుట్టూ ఉన్న పేదలకు ఎంతో కొంత సహాయం చేయాలన్న ఉద్దేశంతో శాంతి సేవా సొసైటీ ఆవిర్భవించిందన్నారు అందులో భాగంగానే నగరంలోని వివిధ సర్కిల్లో దుప్పట్లు లేక చలికి గజ గజ వణుకుతున్న యాచకులకు దుప్పట్లను అందించటం జరిగిందన్నారు దీని ద్వారా వారికి కొంతైనా ఉపశమనం కలుగు తుందని, తెలిపారు.ప్రస్తుత రోజులలో జన్మదిన వేడుకలు, వివాహ దినోత్సవాలకు వేలకు వేలు డబ్బులు వెచ్చించి అంగరంగ వైభవంగా విందులు వినోదాలు జరుపుకోవడం పరిపాటిగా మారిందని, అలాంటి వేడుకలకు వస్తే పేదలకు పట్టెడు అన్నం, వస్త్రాన్ని అందించడం వారికి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి మోహన్, సహాయ కార్యదర్శి విజయ్, అయ్యరి మునెయ్య, యశోద, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన కాలనీ లో వరద బాధితులకు

## నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం

**దక్కిలి డిసెంబర్ 12 సీమకిరణం :** దక్కిలి మండలం పాతనాలపాడు సచివాలయం పరిధిలోని పాతనాలపాడు గ్రామ గిరిజన కాలనీలో వెంకటగిరి నియోజకవర్గం



సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు పాతనాలపాడు వైఎస్ఆర్సిపి నాయకులు ఘట్టమనేని శ్రీనివాసులు మరియు పామూరు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు గట్టమనేని శ్రీనివాసులు మాట్లాడుతూ మీ చౌంగ్ తుఫానుతో పనులు లేక ఉపాధి కోల్పోయిన గిరిజనులు కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం 25 కేజీల బియ్యం ,ఒక కేజీ కందిపప్పు పంపిణీ చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే అభివృద్ధి కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. పాతనాలపాడు గిరిజన కాలనీలో 106 కుటుంబాల వారికి 25 కేజీలు బియ్యం, కందిపప్పు ఈ సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వీఆర్వో గురుమూర్తి గారు, దక్కిలి మండలం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ పామూరు అనిల్ యాదవ్ మరియు గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఏడువారాల వెంకన్నకు లక్ష విరాళం

**ఆత్రేయపురం డిసంబర్12సీమకిరణం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు. విజయవాడ కు చెందిన అనంతనేని జగదీష్ బాబు ఆ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని



అనంతరం స్వామివారి అన్నదాన భవన అభివృద్ధికి సుమారు1,01,116 రూపాయలు విరాళం అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ రమేష్ రుద్దరాజు పాలకు మండల సభ్యులు ఏవో ముదునూరి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపి వెంకటేశ్వర స్వామి చిత్రపటం దాతలకు అందజేశారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల శాంతి కళ్యాణం

**భద్రాద్రి కొత్తగూడెం/ సుజాతనగర్ డిసెంబర్ 12 సీమకిరణం** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ సోమేశ్వర స్వామి శివాలయం లో కార్తీకమాసం పురస్కరించుకొని మాస



శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా జరిగింది. సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ ఆధ్వర్యంలో పూజారులు వేణుగోపాల్ శర్మ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి డైరెక్టర్ లతో కలిసి ఆలయంలో కల్యాణాన్ని వీక్షించారు ఆలయ ఆవరణ మంతా ఓం నమశ్శివాయ అంటు శివ నామ స్మరణలతో మారుమ్మోగింది భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు నేడు శివాలయంలో బుధవారం మహా అన్నాభిషేకం ఉంటుందని భక్తులంతా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడు అన్నదానం

**పుట్టపర్తి డిసెంబర్ 12 సీమకిరణం :** అన్నం పరబ్రహ్మ స్వరూపం... దానాలన్నింటిలోకి అన్నదానం మిన్న అని చెప్తారు. ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చినా కూడా



ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కాని అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు అని భావించిన ఓ ముస్లిం సోదరుడు అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటుచేసి మతాలకతీతంగా ఆదర్శంగా నిలిచాడు.సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామానికి చెందిన షామీర్ అనే ముస్లిం సోదరుడు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించి కుల మతాలకు అతీతంగా మత సామరస్యానికి ఆదర్శంగా నిలిచారు. వారు ఏర్పాటు చేసిన అన్నదానం వద్ద అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాలను వారే వండి, అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. భిక్షను వడ్డించడమే కాకుండా వారు కూడా అక్కడే భిక్ష చేశారు. మతాలను పక్కనపెట్టి ముస్లిం యువకుడు శామీర్ అయ్యప్ప స్వాములకు బిక్షపెట్టడం చాలా సంతోషంగా ఉందని అయ్యప్ప మాలదారులు తెలిపారు.

# పాస్టర్ల ఐక్యత చాటిన సెమీ క్రిస్మస్

**క్రైస్తవులకు క్రిష్టియన్ భవన్ ఏర్పాటు చేయాలి**

**కడప కల్చరల్ డిసెంబర్ 12సీమకిరణం:** నగరంలోని నాగరాజు పేట స్టార్ ఫంక్షన్ హాల్ లో గత సోమవా రం కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ ఆధ్వర్యంలో సమైక్య క్రిస్మస్ వేడుకలు కడప దైవజనులతో పాటు విశ్వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా అమలా పురం నుంచి వచ్చిన బ్రదర్ నరేష్ కుమార్ దైవసందేశం అందించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సమైక్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి ముఖ్య కారణం టౌన్ పరిధిలో ఉన్న దైవజనులం దరూ ఐకమత్యంతో కొనసాగాలని, క్రీస్తును కలిగిన మనస్సుతో క్రైస్తవులు జీవిస్తారనే ఆదర్శం తెలియజేస్తుందన్నారు కొంతమంది పేద పాస్టర్లకు వసతి గృహాలు లేవని, కడపలో క్రిస్టియన్ భవనం ఏర్పాటు చేయాలని, పాస్టర్లకు గౌరవేతనం 5000 నుండి 10000 వరకు పెంచాలని కోరారు అనేక ప్రాంతాల్లో క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ లేదని, క్రైస్తవులైన తమకు ప్రభుత్వ ద్వారా ఎటువంటి ఆర్థిక పరమైన వనరులు



అందలేదని స్పష్టం చేశారు అన్ని మతాల వారి లాగా సంక్షేమ నిధులు క్రైస్తవులకు అమలు పరచలేదని ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా ప్రభుత్వం క్రైస్తవులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు పాస్టర్లందరు ఏకమై ఐక్యతతో కార్యచరణ రూపొందించి, క్రైస్తవులకు రావలసిన హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. పాలకులు తమను గుర్తించి న్యాయమైన కోరికలు తీర్చాలన్నారు ఇందులో కడప సిటీ ఇండిపెండెంట్ పాస్టర్స్ అధ్యక్షులు బ్రదర్ షద్రక్ రాజు, ఏపీ పాస్టర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, పాస్టర్ పి.మహేష్, కడప పాస్టర్స్ ఇవాంజెలికల్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ప్రేమనందం, పాస్టర్ బి.జాన్, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాసులు, కిప్పివా అధ్యక్షులు బిషప్ దానియేలు కృష్ణ దాసు, ఏపీపీఎఫ్ సిటీ జనరల్ సెక్రెటరీ కే.డేవిడ్ రాజ్, కడప పాస్టర్స్ అధ్యక్షులు స్వర్జన్ రాజు, ఏఐసిసి అధ్యక్షులు విజయ్ కిశోర్, బిషప్ శామ్యూల్ బాబు, దేవన్న, కే.దానం, ఎం.విజయ్ శేఖర్ మాట్లాడారు. క్రిస్మస్ తాతతో, క్రిస్మస్ పాటలతో చిన్నారులు అందరినీ అలరింప జేశారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380
బుధవారం 13 డిసెంబర్, 2023

## బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను

# వేగవంతంగా నిర్మించండి

**జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు డిసెంబర్ 12 సీమకిరణం :** బహుళ ప్రయోజనాల నిర్మాణాల భవనాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో





జిల్లా స్థాయి కో–ఆపరేటివ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 102 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అయితే ఇప్పటి వరకు కేవలం 35 మాత్రమే పూర్తి చేశారన్నారు. 18వ తేది నాటికి మరో 35 బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను పూర్తి కావాలన్నారు. 25వ తేది నాటికి బేస్మెంట్ స్థాయిలో ఉన్న మిగిత గోదాములు పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డిఈ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పూర్తి అయిన బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను సొసైటీ వారికి అందజేసిన తరువాత రైతులు పండించిన పంట నిల్వలను నిల్వ చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, మత్స్యశాఖ, హార్టికల్చర్, సివిల్ సప్లైస్ వారికి సాధారణ రుసుముతో అద్దెకు ఇచ్చే అవకాశం ఉంటుందని డిసిఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సిసిఆర్సి కార్డుల ద్వారా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిసిఓను ఆదేశించగా ఇప్పటి వరకు పసుపల సొసైటీ నుండి 34 మంది కౌలు రైతులకు 15 లక్షలు, ఉల్చాల సొసైటీ నుండి 30 మందికి కౌలు రైతులకు 12 లక్షల ఋణాలు మంజూరు చేశామని డిసిఓ జాయింట్ కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డిసిఓ రామాంజనేయులు, కెడిసిసి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఇంజనీర్లు, ఓర్వకల్లు, పసుపల, ఉల్చాల సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల పేరుతో దౌర్జన్య కాండ

**గుంతకల్లు డిసెంబర్ 12 సీమకిరణం :** హనుమేష్ నగర్ లో నివాసం ఉంటున్న రసూల్ బి అనే ఆమె 2008 వ సంవత్సరంలో సర్వే నంబర్ 777–4 సి ప్లాటు నం 58 లో ప్రభుత్వం కేటాయించిన స్థలం అందులో ఆమె ప్రభుత్వ సహకారంతో 40 వేల డబ్బులు



43 బస్తాల సిమెంట్ తీసుకుని ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో కొంతమంది దౌర్జన్యపరులు కుల సంఘాల పేరుతో కట్టుకున్న ఇల్లును ధ్వంసం చేసి కబ్జా చేసుకోవడం జరిగింది. బాధితులు పోలీస్ స్టేషన్ సంప్రదించగా అక్కడ స్పందన కార్యక్రమంలో అర్జీ పెట్టించి ఆ స్థలం రసూల్ బి కి సంబంధించిందే అని నిజ నిర్ధారణ జరిగిన తర్వాత వారు మళ్ళీ ఆ స్థలంలో బేస్ మట్టం నిర్మించడం జరిగింది. దానిని కూడా జెసిబి లతో తొలగించి దౌర్జన్యంగా వారి మీద దాడి చేసి వారికి అండదండ ఎవరూ లేరని అనే నేపంతో దుర్భాషలాడుతూ కబ్జా చేసుకోవడం జరిగింది. బాధితురాలు ఆ వార్డు కౌన్సిలర్ భర్త అయినా జమీల్ ని సంప్రదించగా వారు న్యాయం కోసం ప్రయత్నం చేయగా ఆయన మీద కూడా వ్యక్తిగత దూషణలు కబ్జాకోరులు అని లక్ష్మీదేవి అనే మహిళ వారితో పాటు వచ్చిన కుల సంఘ నాయకులని చెప్పుకుంటూ దౌర్జన్యకాండ తెరలేపిన మహిళ ఆమెకు వస్తాదు పలుకుతూ వచ్చిన వారి మీద కూడా నిందలు వేశారు. రసూల్ బి మైనార్టీ నాయకులను సంప్రదించగా వారు కలుగజేసుకొని రూరల్ పిఎస్ లో దౌర్జన్యం చేసిన వారి మీద ఫిర్యాదు చేయడం జరిగింది. పూర్వపరాలు పరిశీలించి తగిన న్యాయం చేస్తామని సంబంధిత అధికారులు తెలియజేసిన వారిని కూడా దుర్భాషలాడుతూ నిన్నటి రోజున ఆ స్థలంలో లక్ష్మీదేవితో పాటు మరో కొంతమంది దౌర్జన్యపరులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వివరిస్తూ చైర్ పర్సన్ భర్త జమీల్ కబ్జా చేశారని ఇది మాకు సంబంధించిన స్థలమని సంబంధిత ఎమ్మార్వో కి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈరోజు జమీల్ గారు మైనార్టీ నాయకులు ఫ్లయింగ్ మాబు ఈద్గా ఫంక్షన్ హాల్ చైర్మన్ మౌలా టిప్పు సుల్తాన్ ఇత్త హదుల్ ముస్లిమీన్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఏం.డి. ఆర్ ఖలీల్ విరి ఆధ్వర్యంలో ఆ స్థలం యొక్క బాధితరాలు సమక్షంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వివరణ కోరుతూ వారు చేసిన పనిని ఖండించడం జరిగింది కుల సంఘాల పేరుతో దౌర్జన్యకాండ చేస్తున్నటువంటి కొంతమంది ఆట కట్టించాలని నిరుపేద ముస్లిం మైనార్టీల మీద దాడులు జరిగితే సహించమని వారికి సంబంధించిన స్థలం న్యాయపరంగా పూర్వపరాలను తెలుసుకొని రాతలు రాయాలని మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది . రసూల్ బికి న్యాయం జరిగేంతవరకు మేము ఆమెకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . న్యాయపరమైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జబీర్ తన్వీర్ అహ్మద్ గఫార్ ఖాన్ కాంట్రాక్టర్ జిలాన్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు మురళి మరియు అక్కడి స్థానికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చందన ఆర్థిక సాయం

**రాజమహేంద్రవరం/ బొమ్మూరు డిసెంబర్12 సీమకిరణం:** రాఘవేంద్ర నగర్ సచివాలయం–3 నివసిస్తున్న వాసంశెట్టి విజయలక్ష్మి వైయస్సార్సీపి పార్టీ గృహ సారధికి చెందిన ఇల్లు




ప్రమాదవశాత్తు దగ్ధం అయింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో వంటచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి. చూస్తుం డగానే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. వాసంశెట్టి విజయలక్ష్మి కిరాణ దుకాణం, హెూటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది.ఇంట్లో సుమారు రూ.5లక్షల నగదు, కిరాణ సామగ్రి, హెూటల్ సామగ్రి, ఇంటి వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితరాలు తెలిపింది. స్థానికయువకులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిం చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఫైరింజన్ వచ్చేసరికి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ శ్రీ చందననాగేశ్వర్ వాసంశెట్టివిజయలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార ఇచ్చారు. ప్రభుత్వపరంగా బాధితులను ఆదుకుంటానని ,వారి కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కలిపించరు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ కన్వీనర్లు,వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**కీలక కేసులు గుర్తించి..నిందితులకు శిక్ష పడేలా చేయాలి....శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించను.**

**గంజాయి, అక్రమ మద్యం మట్కా పేకాట పై ఉక్కు పాదం మోపాలి.. ఎస్పీ.**

**ఉమ్మడి జిల్లాల బ్యూరో,సీమకిరణం :** నేరాల నియంత్రణలో పోలీసులు కీలకంగా పనిచేస్తూ కీలక కేసులను గుర్తించి వాటిని సాక్షా దారాలతో నిరూపించి నిందితులకు శిక్ష పడేలా చేయాలని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ ఆదేశించారు.మంగళవారం పెనుగొండ డీఎస్పీ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోనిపోలీస్ స్టేషన్లో నిర్వహణ,సిబ్బంది పనితీరు,విధులు,ముఖ్యమైన కేసుల దర్యాప్తు,స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో సీజ్ చేయబడిన వాహనాలు మొదలైన వాటి గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణా, క్రయ విక్రయాలు నిరంతర నిఘా కొనసాగించాలని, వివిధ సర్కిల్స్ లలో మాదక ద్రవ్యాల వినియోగం,వాటి చెడు ప్రభావం,వాటిని వినియోగించిన వారికి విధించే శిక్షల గురించి పెద్ద పెద్ద హెూర్డింగ్లు ఏర్పాటు చేసి ప్రజలు,విద్యార్థులు వాటికి దూరంగ ఉండేలా అవగాహన కల్పించాలని ఎన్ డి పి ఎల్ కేసులలో, ఎర్రచందనం అక్రమ రవాణా కేసులలో పెండింగ్ లో ఉన్న వారెంట్ లను అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో మహిళా పోలీసుల బాధ్యత ఎంతో కీలకమైందని, ప్రజలతో



మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు.మహిళా పోలీసులు తరచు పాఠశాలలు కాలేజీలను సందర్శించి మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించాలని ఎవరైనా అందుకు బానిసలై ఉంటే అటువంటి వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు.స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ ల పై ప్రత్యేక దృష్టి సారించి,వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలిని తెలియజేసారు.బీట్స్ బాగా పెంచి స్టేషన్లో పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించి వాటి పూర్తిస్థాయి నియంత్రణ చర్యలు తీసుకోవాలని, ఆదేశించారు. మట్కా,జూదం,అక్రమ మద్యం తయారీపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, స్టేషన్ కి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, వారికి సేవలందించాలని తెలియజేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామ సందర్శనలు చేసి అక్కడ ప్రజలు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మం కలిగే విధంగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. ఎక్కడైనా సిబ్బంది కేసులలో కానీ, విధి నిర్వహణలో కానీ,నిర్లక్ష్యం చేస్తే శాఖ చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల్లో భద్రతా కట్టుదిట్టం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, పెనుగొండ డిఎస్పి హుస్సేన్ పీరా,సిఐ లు రాజా రమేష్, సుబ్బరాయుడు ,ఎస్ఐలు, రాజేష్ విజయ్ కుమార్, సీసీ రాఘవేంద్ర మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**కోసిగి, డిసెంబర్ 12, (సీమకిరణం న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కర్నూల్ లో జరుగు భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో జాత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 16 17 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు మొట్టమొదటిసారిగా కర్నూల్ నగరంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి రైతు ఉద్యమ నాయకులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు విద్యుత్ సంస్కరణ పేరుతో వ్యవసాయ బోరుబావులకు మీటర్లు పెట్టి బలవంతంగా రైతుల నుండి విద్యుత్ బిల్లులు వసూలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన కోరారు కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఉందని ఈ ప్రాంతం



సాగునీరు ప్రాజెక్టు లేక పరిశ్రమలు లేక ఉద్యోగాలు లేక రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు పాలకులు ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కోసిగి మండలంలో పులికనుము ద్వారా సాగునీరు ఇస్తామని చెప్పి ఇంతవరకు సాగునీరు అందించలేకపోయారని ఆయన విమర్శించారు ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం వెంటనే చేపట్టి ఈ ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వాలని అదేవిధంగా ఈ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణకు వలసలు నివారణకు తగు చర్యలు తీసుకోవాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వర్షా బావ పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని రైతు రుణాలు మాఫీ చేయాలని వ్యవసాయ బోరుబావులకు మీటర్లు పెట్టరాదని ఈ ప్రాంతంలో వలసలు నివారణకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కావున 15వ తేదీన కర్నూల్ లో జరిగే రైతు బహిరంగ సభకు మండలంలోని రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు అనంతరం ఆటో జాత మండలంలోని చంపాపురం సజ్జలగుడం ఐరన్గల్లు షాద్నగర్ కొట్టాలూరు అగసనూరు కందుకూరు కామన్ దొడ్డి ఆర్లబండ కోల్మన్ పేట దుద్ది తదితర గ్రామాల్లో ఆటో జాత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ సిఐటియు మండల కార్యదర్శి రాముడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగేంద్ర చిన్నారెడ్డి ఆటో యూనియన్ నాయకులు రాము కోసిగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలంలో అంగన్వాడి టీచర్లు ధర్నా

**డక్కిలి డిసెంబర్ 12 సీమకిరణం** మండలంలో అంగన్వాడి టీచర్లు ధర్నాకి దిగేరు, అంగన్వాడి అక్క చెల్లెమ్మల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించలని డక్కిలి మండలం ఎంపీడీవో ఆఫీసు వద్ద ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ లను మూసివేసి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్మికులు కలిసి ఎంపీడీవో కి అర్జీ సమర్పించారు. సమ్మెలో



భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరసన ధర్నా చేపట్టారు.ఈ నిరసన సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల కార్యదర్శి ,అధ్యక్షులు పాల్గొని అంగన్వాడీ చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సమ్మె సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు కోరారు.అంగన్వాడి లకు కనీస వేతనం 26 వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలి. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి. హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలను రూపొందించాలి. ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలి. సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం బీమా ఇవ్వాలి. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలి. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు, బిల్లుల్ని వెంటనే ఇవ్వాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఐ ఎఫ్ టి యు కార్యదర్శి, సెక్టార్ లీడర్స్ మరియు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ సెంటర్ కార్యకర్తలు ఈ నిరసన సమ్మెలో పాల్గొన్నారు.


## ఒత్తిడి అధిగమించేందుకు యోగ సాధన వైపు

# అడుగులు వేయాలి

**కర్నూల్ నుంచి అంతర్జాతీయ యోగా పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావడం శుభ పరిణామం**

**రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్**

**కర్నూలు టౌన్, డిసెంబర్ 12, (సీమకిరణం న్యూస్) :** ఈనెల 16 నుంచి 17 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని ఘజియాబాద్ లో జరగబోయే రెండో ప్రపంచ యోగ పోటీలకు కర్నూలు నగరానికి చెందిన యోగ క్రీడాకారులు ఎంపిక కావడం శుభ పరి ణామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరం లోని టీజీవి నివాసంలో అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా



టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దనందిక జీవితంలో మానసిక ఒత్తిడి అధిగమించేందుకు యోగ సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు.ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాలు యోగ వైపు అడుగులు వేస్తూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారవుతున్నారన్నారు.జిల్లా కూడా క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ఉండడం అభినందనీయ మన్నారు. యోగ శిక్షకులు అవినాష్ శెట్టి, మునిస్వామి,ప్రసన్న, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదర్శన

**కోరుకొండ శ్రీ రంగనాథ స్వామి ఆలయ పునః నిర్మాణానికి చర్యలు...పలు సూచనలు చేసిన జక్కంపూడి విజయలక్ష్మి**

**తూర్పుగోదావరి/కోరుకొండ డిసెంబర్ 12 సీమకిరణం:** మంగళవారం నాడు కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నందు గిరి ప్రదర్శన ఏర్పాట్లపై నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె ప్రసంగించారు..ఈ సందర్భంగా శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడు తూ కోరిన కోరికలు నెరవేర్చే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈ నెల 15వ తేదీన ఉదయం 9:32 గంటలకు కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి గిరి ప్రదర్శనకు అన్ని





ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.కోరుకొండ అనగా కోరికలు తీర్చే గిరి అని అర్థమని,భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మీద ఉన్న నమ్మకంతో గిరి ప్రదర్శనచేస్తే,సర్వ కోరికలు నెరవేరుతాయని భక్తులలో ప్రగాఢ నమ్మకం ఉందన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అనుగ్రహం పొందడానికి ధర్మబద్ధమైన కోరికలు నెరవేర్చు కోవడానికి శ్రీ మహా విష్ణు వశించే అశ్వత్థ వృక్ష పత్రమును (రావి ఆకు) ముడుపుతో పాటు ఓం నమో భగవతే శ్రీ లక్ష్మీ నరసింహాయ నమః మంత్రం జపిస్తూ గిరి ప్రదర్శన చేస్తే అనంతమైన పుణ్యం లభిస్తుందన్నారు.కోరుకొండలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి అన్ని చర్యలు చేపడుతున్నామని త్వరలోనే శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదగా ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చూడతామన్నారు. ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి గిరి ప్రదర్శన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆమె కోరారు.అనంతరం శ్రీ కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరి ప్రదర్శన మార్గమును ఆలయ అధికారులతో కలిసి పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్,తాడి హరిచంద్ర ప్రసాద్ వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com